ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 10, ఏప్రిల్ 2026 16 పేజీలు



## రాష్ట్రంలో రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణ

నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన డిప్యూటీ సీఎం

2వ పేజీలో...



# ఐదు గ్రామాల కోసం భద్రాచలం గర్జన

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఐదు గ్రామ పంచాయతీల విలీనంపై భద్రాచలంలో మళ్లీ ఉద్యమ జ్వాలలు రగులుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన ఆ ఐదు గ్రామాలను తిరిగి భద్రాచలం పరిధిలోకి తీసుకురావాలని అఖిలపక్ష నేతలు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంస్థలు ఏకమై గళమెత్తుతున్నాయి. ఈ అంశాన్ని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు రూపంలో ప్రవేశపెట్టాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



- రెండు రాష్ట్రాల మధ్య పరిపాలనా గందరగోళం
- విలీనం లేకుంటే అభివృద్ధి అసాధ్యం అంటున్న నేతలు
- ఉద్యమానికి సిద్ధమైన ఉద్యోగ, ప్రజా సంఘాలు
- సీఎంలతో పాటు కేంద్రం జోక్యం కోరిన నాయకత్వం
- భద్రాచలం నుంచి ఢిల్లీ దాకా పోరాటానికి

2వ పేజీలో...

## పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని అఖిలపక్షం అల్టిమేటం

## సరిహద్దుల్లో చిక్కుకున్న పట్టణం.. ప్రజలలో పెరుగుతున్న ఆగ్రహం

గురువారం హరిత హోటల్‌లో జరిగిన ఐక్యవేదిక సమావేశం ఈ ఉద్యమానికి కొత్త ఊపిరినిచ్చింది. రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ!!భద్రాచలం చరిత్రలో ఇదో కీలక మలుపని పేర్కొన్నారు. ఐదు గ్రామాల విభజనతో ఏర్పడిన సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయని అన్నారు.

**సరిహద్దుల మధ్య చిక్కుకున్న భద్రాచలం**

వివిధ పత్రికల కథనాల ప్రకారం, భద్రాచలం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలోనే



2వ పేజీలో...

# హై కోర్టులో దొంతికుంట వివాదం

## సరిహద్దు పట్టాదారుని విస్మరించారని పిటిషన్

- వాకింగ్ ట్రాక్ పర్యావరణ విఘాతమేనా
- బఫర్‌జోన్ వాడుకుంటే పరిహారమివ్వాలని డిమాండ్
- తెలంగాణా ఇరిగేషన్‌కి నోటీస్‌లు పంపిన న్యాయస్థానం
- రెవెన్యూ..మున్సిపాలిటీలూ ప్రతివాదులే
- ఎవరికీ అన్యాయం జరుగనీయమన్న ఉన్నతాధికారి

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

కొన్నాళ్లుగా వివాదాలతో అట్టుడుకుతున్న "దొంతికుంట" వ్యవహారం తెలంగాణా హైకోర్ట్‌కి చేరింది. దీనికి హద్దుల్లో సర్వే నెంబర్:1333లో పట్టాదారుగా ఉన్న కోటగిరి.రామమోహనరావు, తదితరులు రిట్‌పిటిషన్ నెంబర్: 10222/2026 ద్వారా న్యాయస్థానాన్ని




- వెలుగులు నింపాల్సినవాడు.. బినామీ చీకట్లలో!
- తన వర్గానికే గుత్తేదారుల పగ్గాలు..
- టెండర్ వ్యవస్థకు తాళం
- బయటపడకుండా లోపలే 'మేనేజ్'.. ఫైళ్లకే మౌనం!




2వ పేజీలో...

# షాక్ కొడుతున్న అధికారి లీలలు..!

**ఇల్లందు, ప్రభాతవార్త:**

ప్రజల ఇళ్లలో వెలుగులు నింపాల్సిన బాధ్యతగల అధికారి, ఇప్పుడు తన వ్యవహారాలతోనే వ్యవస్థపై 'షాక్' కొడుతున్నాడన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. బాధ్యతాయుతమైన పదవిని కవచంగా చేసుకుని, నిబంధనలను పక్కనబెట్టి, అధికారాన్ని వ్యక్తిగత లాభాల కోసం వాడుకుంటున్నాడన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.

పారదర్శకతకు ప్రతీకగా ఉండాల్సిన పనుల కేటాయింపులు, ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా బినామీ వ్యవహారాల కింద నడుస్తున్నాయన్న ఆరోపణలు బయటకు రావడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. అధికారిక టెండర్ ప్రక్రియను పూర్తిగా పక్కనబెట్టి, ముందే నిర్ణయించిన వ్యక్తులకు పనులు కట్టబెడుతున్నాడనే సమాచారం బయటకు రావడం సంచలనంగా మారింది.

**తన వర్గానికే ప్రాధాన్యం.. అర్హులకు అన్యాయం!**

వివరాల ప్రకారం, సంబంధిత అధికారి తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే గుత్తేదారు అవకాశాలు కల్పిస్తున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. అర్హతలు, అనుభవం అన్నవి పక్కన పెట్టి, 'సన్నిహితుల'కే ప్రాధాన్యం ఇస్తూ టెండర్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నాడని కాంట్రాక్టర్ల వర్గం

## ఐదు గ్రామాల కోసం భద్రాచలం గర్జన!

### మొదటి పేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ఉండటం వల్ల పరిపాలనలో అనేక అవరోధాలు ఏర్పడుతున్నాయి. రెవెన్యూ, పోలీసు, ఆరోగ్యం, విద్య వంటి విభాగాల్లో సమన్వయం లోపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి.

కొన్ని పత్రికలు ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయం ఏమిటంటే!! భద్రాచలం పట్టణ శివారు ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం వల్ల పట్టణ విస్తరణకు పెద్ద అడ్డంకిగా మారింది. రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి ప్రాజెక్టులు అమలు చేయడంలో అధికారులు తలమునకలవుతున్నారు.

**ప్రజల జీవితాల్లో ఇబ్బందుల పరంపర**

స్థానికుల వాదన ప్రకారం, ఒకే కుటుంబం రెండు రాష్ట్రాల్లో విభజించబడిన ఉదాహరణలు ఉన్నాయి. రేషన్ కార్డులు, పింఛన్లు, విద్యార్థుల చదువు, వైద్య సేవలు!!ప్రతి విషయంలో గందరగోళం నెలకొంది. ఈ సమస్యలను పలు పత్రికలు వరుస కథనాలుగా ప్రచురిస్తూ సమస్య తీవ్రతను వెలుగులోకి తీసుకువచ్చాయి.

**రాజకీయంగా కూడా హాట్ టాపిక్**

ఇటీవల కాలంలో ఈ అంశం రాజకీయంగా కూడా వేడెక్కుతోంది. రాష్ట్ర మంత్రి తుమ్మల ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకుంటూ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను కలిసినట్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో సమస్యకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యత పెరిగింది.

**ఉద్యమానికి అఖిలపక్ష మద్దతు**

భద్రాచలంలో జరిగిన సమావేశంలో అన్ని పార్టీల నేతలు ఒకే వేదికపైకి రావడం విశేషం. ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఆదివాసీ సంస్థలు అన్నికలిసి ఉద్యమానికి మద్దతు ప్రకటించాయి. ఇది మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

**ఢిల్లీ దాకా పోరాటం**

భద్రాచలం నుంచి పార్లమెంట్ వరకు పోరాటం తీసుకెళ్తాం" అని నేతలు స్పష్టం చేశారు. త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహించి తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించనున్నారు. అవసరమైతే నిరసనలు, ర్యాలీలు, దీక్షలు చేపట్టేందుకు సిద్ధమని హెచ్చరించారు.

**భద్రాచలం భవిష్యత్తు ఏ దిశగా?**

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఐదు గ్రామాల విలీనం భద్రాచలం అభివృద్ధికి కీలకం. లేకపోతే పట్టణ విస్తరణ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం అత్యంత కీలకంగా మారింది. ఈ సమావేశంలో సర్పంచులు పూనెం కృష్ణ, తిప్పన సిద్దులు, గడ్డం స్వామి, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, యువ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

## హైకోర్టులో దొంతికుంట వివాదం

### మొదటి పేజీ తరువాయి..

పలు అభ్యర్థనలు చేశారు. దీంతో మొన్న 7 వ తేదీన గౌరవ జస్టిస్ ఇవి వేణుగోపాల్ బెంచ్‌మీద ప్రాథమిక విచారణ నేపథ్యంలో., నీటిపారుదల, రెవెన్యూ, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు హైకోర్ట్ నోటీస్ జారీ చేసింది. పిటిషనర్లు అడుగుతున్న దానికి వీరు సమాధానం చెప్పేందుకు వారం పాటు సమయమిచ్చింది. ప్రధానంగా వీరుకోరుతున్న దేమంటే., దొంతికుంట చెరువు సర్వే నెంబర్: 1349 కి ఆనుకుని సర్వే నెంబర్: 1333 లో తమకు కొంత పట్టాభూమి ఉండగా.,పైన పేర్కొన్న ప్రభుత్వ శాఖలు ట్యాంక్ బౌండ్రీలు నిర్ధారించే సమయంలో జరిపిన సర్వే ప్రక్రియలో తమకు కనీస సమాచారం ఇవ్వలేదన్నారు. ఇండియన్ సర్వే అండ్ బౌండ్రీ చట్టం ప్రకారం ఈ నిర్లక్ష్యం తగదని.,. యజమాని లేకుండా అతని భూహద్దుల్ని ఎలా ఖరారు చేస్తారని పిటిషనర్లు న్యాయస్థానంలో ప్రభుత్వ శాఖల పనితీరుని సవాల్ చేశారు. ఇన్నాళ్ళూ సాగునీటి అవసరాల కోసమని పట్టాభూమి అయినప్పటికీ., బఫర్‌జోన్ కింద తాము వదిలేశామని, మరి ఇప్పుడు వ్యవసాయేతర అవసరాలకు పిక్‌నిక్ స్పాట్‌కోసం చెర్వు చుట్టూ ట్రాక్ కడుతున్నప్పుడు., తమ భూమిలోకి ఆ ట్రాక్ ప్రవేశిస్తే విధిగా 2013 జాతీయ భూసేకరణ చట్టం ద్వారా పరిహారమిప్పించాలని కోరారు. దీంతోబాటు సాగునీటి వనరుగా ఉన్న చెర్వుని ఇలా కుదించేస్తే పర్యావరణ విఘాతం కలుగుతుందనే వాదనని కూడా పొందుపరిచారు. ఈనెల 16న ఇరిగేషన్‌తో పాటు ఇతర ప్రతివాదులు కౌంటర్ వేయాలి. వాళ్ళేమి చెబుతారో దాన్నిబట్టి న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులు ఇవ్వనున్నది. ఈలోగా పనులు ముమ్మరం చేస్తారేమో అనే సందేహాన్ని పిటిషనర్ తరపు న్యాయవాది బెంచ్‌ముందర వ్యాఖ్యానించగా., అలాంటిదేమీ ఉండదని ఇరిగేషన్ ఎజిపి సమాధానమివ్వడం గమనార్హం. ఇదిలా ఉండగా.,తాజా పర్యవసానాలపై ఇరిగేషన్ ఉన్నతాధికారి ఒకరు ప్రభాతవార్తతో మాట్లాడారు. పిటిషనర్ల వాదనలను వారి ప్రయోజనాలనూ సయితం తాము పరిగణలోకి తీసుకుని ముందుకు వెళతామని, ఇక్కడ ఎవరికీ నష్టం జరిగే పనులు తమ శాఖ చేయబోదని.,అవసరమైతే తాము రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దుతామని చెప్పడం గమనార్హం.

---

## షాక్ కొడుతున్న అధికారి లీలలు..!

### మొదటి పేజీ తరువాయి..

ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీంతో నిజమైన అర్హులు పక్కకు తప్పించబడుతూ, అవినీతి వలయంలో వ్యవస్థ చిక్కుకుపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**బయటపడకుండా బలమైన కవచం.. ఫైళ్లకే 'లాక్'!**

ఈ వ్యవహారం బయటపడకుండా ఉండేందుకు అధికారి ప్రత్యేక వ్యూహాలు అమలు చేస్తున్నాడన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. ఫైళ్ల నిర్వహణలో గోప్యత పేరుతో సమాచారం దాచిపెట్టడం, అవసరమైన రికార్డులు అందుబాటులో లేకుండా చేయడం, లోపలే విషయాలను 'సెట్టిల్' చేయడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ అక్రమాల వెనుక ఎంత పెద్ద నెట్‌వర్క్ ఉందో అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజా ధనం ప్రమాదంలో.. నమ్మకం దెబ్బతింటోంది!**

ఇలాంటి వ్యవహారాల వల్ల ప్రజా ధనం దుర్వినియోగం అవుతుండటమే కాకుండా, ప్రభుత్వంపై ప్రజల నమ్మకం కూడా క్రమంగా దెబ్బతింటోందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**ఉన్నతాధికారులు స్పందిస్తారా..? లేక మోనమేనా?**

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బినామీ వ్యవహారాలు, టెండర్ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే "వ్యవస్థనే చీకటిలోకి నెడుతున్న ఈ లీలలు" మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

---

## గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**మంత్రి సీతక్కను కలిసిన సర్పంచులు**

**బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 9**

బయ్యారం మండలంలోని 29 పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చి ఆదుకోవాలని బయ్యారం మండల గ్రామ పంచాయతీ సర్పంచులు గిరిజన శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. మండలంలో గురువారం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఇంటికి రావడంతో సర్పంచులు మంత్రిని, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి



గ్రామాల అభివృద్ధిలో భాగంగా బోర్వెల్,సిసి రోడ్లు,సోలార్ లైట్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,సర్పంచ్ లు భూక్యా ప్రవీణ్ నాయక్,బానోత్ లింగా నాయక్,సరస్వతి రాందాసు నాయక్, వెంకన్న,వనిత, తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

---

## రాష్ట్రంలో రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణ

**విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

**జూన్ 2 నుండి ఇందిరమ్మ బీమా అమలు**

**వచ్చే విద్యా సంవత్సరం నుండి20 లక్షల విద్యార్థులకు అల్పాహారం**

**నియోజకవర్గంలో రూ.55.20 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజలు**

**నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన డిప్యూటీ సీఎం**

**మధిర ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని అందుబాటులో ఉన్న ప్రతి సాగునీటి వనరులను విస్తరించడం జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఆయన నియోజకవర్గ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవన పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 నుండి 12వ తరగతి చదువుతున్న 777 మంది విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 648 విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా భవిష్యత్తు మానవ వనాలను సృష్టించే లక్ష్యంతో వంద నియోజకవర్గాలలో ఒక్కొక్క టి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ల నిర్మాణం చేపడుతున్నదని తెలిపారు. అలాగే రాబోయే విద్యా సంవత్సరం నుండి 119 నియోజకవర్గ కేంద్రాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ప్రారంభిస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. విద్య రంగాన్ని బలోపేతం చేయడం లో భాగంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రతి విద్యార్థి అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యనభ్యసించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్స రం నుండి రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులకు అల్పాహ్నార ను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలు రైతుల పిల్లలకు మెరుగైన విద్య అందించడంతోపాటు ఆ కుటుంబాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు లో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని భవిష్యత్తులో కూడా విద్యారంగం మరింత పటిష్టం కానున్నదని ఆశాభం వ్యక్తం చేశారు. అనంతరం భీమవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ 36.50 కోట్ల అంచనా తో కట్టలేరు ప్రాజెక్టు ఆనకట్ట కాలువల ఆధునికరణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని అన్నారు. ప్రతి సాగునీటి వనరులను విస్తరించడం ద్వారా రైతాంగానికి సాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎర్రుపాలెం మండలంలో వంగమూడి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో నియోజకవర్గ పరిధిలోని వైరా మున్నేరు కట్టలేరు నదుల స్థిరీకరణ నీటి వనరుల సద్వినియోగంపై నిరక్ష్ర్యం కొనసాగిందన్నారు.

**జూన్ 2 నుండి ఇందిరమ్మ బీమా అమలు**

:రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా జూన్ 2 నుండి ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.18.30 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో మధిర మండల పరిధిలోని అంబర్పేటమాటూరు పేట, మల్లారం నుండి మిట్టగూడెం వరకు రహదారుల నిర్మాణాలకి 18. 30 కోట్లతో భూమి పూజలు నిర్వహించారు. మధిర పట్టణంలో రూ. 40 లక్షలతో నిర్మించిన విద్యుత్ శాఖ నూతన కార్యాలయంను ఎన్పీడీసీఎల్ ఎండి వరుణ్ రెడ్డి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రారంభించిన ఆయన, నూతనంగా నిర్మించిన ఈ ఆర్ సి భవనం, ఎస్ పి ఎం భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని దేశంలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానం చేసే విధంగా రోడ్లు నిర్మించడం విస్తరించడం జరుగుతుందన్నారు. అలాగే రైల్వే కారిడార్ ను కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు నదిలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అండర్-14 టెన్నీస్ బాల్ క్రికెట్ ద్వైపాక్షి సీరిస్‌కు నలుగురు విద్యార్థుల ఎంపిక

*తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*

మే నెలలో శ్రీలంకలో జరగబోయే అండర్-14 టెన్నీస్ బాల్ క్రికెట్ ద్వైపాక్షి సీరిస్‌కు యూనివర్సల్ విద్యాలయంకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ కనబరచడంతో జాతీయ టెన్నీస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 15 మంది సభ్యులను ప్రకటించిన నేపథ్యంలో నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, క్రికెట్ కోచ్ నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.



## రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

*తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పినపాక గ్రామంలోని రేషన్ దుకాణాన్ని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి, వేసవి నేపథ్యంలో సాయంత్రం వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రేషన్ సరఫరా చేయాలని డీలర్‌ను కోరారు.

## లంకపల్లిలో పట్ట పగలు.. వింత దొంగతనం

*పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలో లంకపల్లి గ్రామంలో గురువారం పట్ట పగలు జరిగిన వింత దొంగతనం కలకలం రేపింది. బంగారం, వెండి ఆభరణాలతో పాటు వంట నూనె, గ్యాస్ సిలిండర్‌ను కూడా ఎత్తుకెళ్లడం ఆశ్చర్యానికి గురి చేసింది. వివరాల్లోకి వెళితే.. జార్ఖండ్ నుండి వచ్చి లంకపల్లి గ్రామంలోని మసీద్‌లో నాలుగు సంవత్సరాలుగా మహమ్మద్ కమాలుద్దీన్



మోలీ సాబ్‌గా పని చేస్తున్నాడు. మసీద్ ఆవరణంలోనే నివాసం ఉంటూ లంకపల్లి సెంటర్‌లో ఫ్యాన్సీ షాపు నిర్వహించుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం కూడా మోలీ సాబ్ తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి షాపుకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళాలు పగలకొట్టి, ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించారు. బీరువా తాళాలు పగలకొట్టి అందులోని పది వేల నగదుతో పాటు 5.195 గ్రాముల బంగారు ఆభరణాలు, 454.74 గ్రాముల వెండి ఆభరణాలను గుర్తు తెలియని దుండగులు అపహరించారని ఆవేదనకు గురయ్యారు. అంతే కాకుండా ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు 15 లీటర్ల వంట నూనె, గ్యాస్ సిలిండర్‌ను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కనెక్షన్‌ను తీసేసి మరీ గ్యాస్ సిలిండర్‌ను దొంగలిం చారు. బాధితుడు వి.ఎం. బంజర్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




## కోడి పందేల స్థావరం పై పోలీసుల దాడి

**9 మంది అరెస్టు 9 మోటర్ సైకిళ్లు రెండు కోళ్లు స్వాధీనం**

*మధిర ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ శివారు చెరువు దగ్గరలో కోడిపందెం ఆడుతున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం వరకు మధిర టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడ పందెం ఆడేందుకు సిద్ధంగా ఉంచిన రెండు కోళ్ళు 9 మోటార్ సైకిల్ లను, రూ.11590 లను స్వాధీనం చేసుకుని 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మధిర పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ దోమల రమేష్ తెలిపారు. సంఘటన స్థలం నుండి మరికొంతమంది పారి పోయినట్లు ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో మధిర టౌన్ ఎస్సై సాయిన్నీ నవిత మరియు సిబ్బంది పాల్గొన్నారు మధిర టౌన్ పరిధిలో ఎవ్వరైనా కోడి పందెంలు కానీ పేకాట ఆడిన నిర్వహించడం జరిగిన వారిపై కటిన చరియలు తీసుకోవడం జరుగుతుందని మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ తెలిపారు.

## ఫ్లై యాష్ ట్యాంకర్ బోల్తా డ్రైవర్ మృతి

*బోనకల్, ప్రభాతవార్త :*

మండల పరిధిలో గల పెద్దబీరవల్లి గ్రామపంచాయతీ నందు



తెల్లవారుజామున సుమారు 01:30 గంటలకు, జగ్గయ్యపేటకు చెందిన రామంజనేయ ట్రాన్స్‌పోర్ట్ వారి తెశ39 గి 6979 నంబరు గల ఫ్లై యాష్ ట్యాంకర్ కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తోంది., పెద్దబీరవల్లి గ్రామం మలుపు సమీపంలో, అతివేగం కారణంగా డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో, ట్యాంకర్ డ్రైవర్ అయిన చక్రపాణి పై పడటంతో అతను అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చెసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై పి వెంకన్న తెలిపారు

## బస్టాండ్ లో వ్యక్తి మృతి

*కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

స్థానిక కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కొత్తగూడెం వన్ టౌన్ సీఐ కరుణాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం... సుమారు 45 సంవత్సరాల వయస్సు ఉన్న మగవ్యక్తి బస్టాండ్‌లో బుధవారం రాత్రి నిద్రపోయి అక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం అందడంతో పోలీసు బృందం వెంటనే అక్కడికి చేరుకున్నారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ మార్చురీకి తరలించారు. మృతుడు బయ్యారం ఇటుకబట్టిలో పని చేస్తున్నాడని, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అరవింద్ గా గుర్తించారు.! మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. పోలీసులు మృతుడి గుర్తింపును, మరణ కారణాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఎదుట విద్యార్థినిల ధర్నా

**హెచ్ఎం నెహ్రూ పై సత్వరమే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్**

**హెచ్ఎం కోసం కన్నీటితో రెండు గంటల పాటు ఆందోళన యధాతధంగా పాఠశాలకు పంపించండి**

**లేకపోతే మేము పరీక్షలు రాయమని స్పష్టం చేసిన బాలికలు...**

**తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయురాలను తొలగించండి**

**ఆమె డిప్యూటేషన్ ను రద్దు చేయాలని నినాదాలు చేసిన బాలికలు**

*కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్ర మ పాఠశాల ఎదుట విద్యార్థినిలు గురు వారం రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం బి. నెహ్రు ను సంబంధిత ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. హెచ్ఎం కొరకు కన్నీటితో బాలికలు ఆందోళన నిర్వహించారు. పాఠ శాలలో డిప్యూటేషన్ పై పని చేస్తున్న ఓ ఉపాధ్యా యురాలు హెచ్ఎం పై తప్పుడు ఆరోపణలు చేయడంతో అధికారులు హెచ్ఎం ను సస్పెండ్ చేశారని తెలిపా రు. హెచ్ఎం పై విధించిన సస్పెన్షన్ ను తక్షణమే ఎత్తివేయాలని, తిరిగి పాఠశాలకి యథాతదంగా పంపించాలని ఈ సంద ర్భంగా బాలికలు డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసి అకా రణంగా హెచ్ఎం సస్పెన్షన్ కు కారణమైన ఆ ఉపాధ్యాయురాలను తక్షణమే తొలగిం చాలని, ఆమె డిప్యూటేషన్ రద్దు చేయాల ని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందో ళనలను మరింత ఉధృతం చేస్తామని బాలికలు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆం దోళన సమాచారాన్ని అందుకున్న తాసి ల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై పి.శ్రీకాంత్, పోలీసులు, మాజీ సర్పంచ్ అజ్మీర హరి నాయక్, స్థానికులు పాఠశాలను సంద ర్శించి విద్యార్థినిల ఆందోళన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగు తుందని తెలియజేయడంతో బాలికలు ఆందోళన విరమించి కామన్ పరీక్షలకు హాజరు కావడం జరిగింది. “ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ అధికారులు : ఆశ్రమ పాఠశాల ఎదుట విద్యార్థినిలుపాఠశాల హెచ్ఎం పై విధించిన సస్పెన్షన్ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళ న నిర్వహిస్తున్న సమాచారాన్ని మండల అధికారుల ద్వారా తెలుసుకున్న వైరా ఏ టి డి ఓ పి.రమేష్, ఖమ్మం ఏటీడీవో బి.సత్యవతి పాఠశాలను సందర్శించారు. బాలికలను ఆందోళన వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం సస్పెన్షన్ ఎత్తి వేత, ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్ రద్దు చేయాలనే అంశాన్ని ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రించటం జరుగుతుందని స్పష్టం చేయ డం జరిగింది. కాగా హెచ్ఎం పై ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయురాలు ను పాఠశాల నుండి తప్పించడమే కాక ఆమె డిప్యూటే షన్ కూడా సంబంధిత ఉన్నతాధికారు లు రద్దు చేసినట్లు తెలిసింది.





## ఇసుక ట్రాక్టర్ మరియు జెసిబి పట్టివేత, కేసు నమోదు.

*అశ్వాపురం ,ప్రభాతవార్త, ఏప్రిల్ 09:*




అ వ మ్మ గా రి ప ల్లి గోదావరి ర్యాంప్ నుంచి అక్రమంగా ఇసుకను తీసుకు వస్తున్న డ్రైవర్ కారం రవికుమార్ మరియు ఓనర్ కోడి విష్ణు వద్ద నుంచి ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి పిడిపిపి యాక్ట్ క్రింద వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే జెసిబి ని సీజ్ చేసి ఓనర్ రాసాల నరేష్ పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తోలినట్లయితే వారి ట్రాక్టర్ సీజ్ చేయబడుతుందని, అదేవిధంగా కేసు నమోదు చేసి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

# కార్మికుల న్యాయమైన సమస్యలు యాజమాన్యం పరిష్కరించాలి

**- మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత**




**సారపాక, ప్రభాతవార్త:** ఐటీసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను ఐటిసి యాజమాన్యం పరిష్కరించాలని మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కోరారు. ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులు 15వ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14వ వేతన ఒప్పందం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ తో చర్చకు జరిపి పనికి తగిన వేతనం చెల్లించాలని ఐటీసీ యాజమాన్యాన్ని కోరారు. కార్మికుల రిలే నిరాహార దీక్షలకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తమ న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు వెన్నంటే ఉంటామని అన్నారు. ఈ దీక్షలకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు స్థానికొమ్మ శంకర్ రెడ్డి, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను జానపద టౌన్ యూత్ అధ్యక్షుడు సోమలక్ష్మి ్మ చైతన్య రెడ్డి, ఐటీసీ ఎంప్లాయిస్ నాయకులు షాబీర్, బిఆర్టియు కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటరమణ, నాయకులు చుట్టి ఆంజనేయులు, శ్రీను, సురేష్, వెంకటరెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

# న్యాయం చేయండి

**- ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు వేడుకోలు**





దుమ్ముగూడెం ప్రభాతవార్త: సాక్షాత్తు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఇందిరమ్మ ఇంటికి పలు ఆటంకాలు సృష్టిస్తూ ఇంటి నిర్మాణం ముందుకు సాగకుండా కొంతమంది అడ్డుపడుతున్నారని తనకు న్యాయం చేయాలంటూ ఇందిరమ్మ ఇంటి మహిళ లబ్ధిదారు దుమ్ముగూడెం మండల అధికారులకు మొరపెట్టుకుంది మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన తాటి లక్ష్మి అనే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ లకు ఒక వినతి పత్రాన్ని సమర్పించింది గత 30 సంవత్సరాలుగా ములకపాడు గ్రామం వద్ద రెవెన్యూ శాఖ వారు ఇచ్చిన ఇంటి స్థలంలో గుడిసె వేసుకొని నివసిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని దీంతో స్థానిక ఎమ్మెల్యే కూడా అట్టి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఇంటి నిర్మాణ పనులు మొదలుపెట్టి బేస్ మట్టం వరకు నిర్మించిన తర్వాత అట్టి స్థలం నాదని కొంతమంది నిర్మాణాన్ని ఆపడానికి ప్రయత్నించారని బేస్ మట్టం వరకు నిర్మాణం పూర్తయిన ఇంటికి ఫోటో తీసి సంబంధిత అధికారులకు పంపించాల్సిన కార్యదర్శి ఫోటో తీయకుండా జాప్యం చేస్తూ తమను ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదులో ఆమె పేర్కొంది గత 30 సంవత్సరాలుగా పూరి గుడిసెలో నివాసం ఉంటున్న తమకు న్యాయం చేసి ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

# పైడిగూడెంలో పోషన్ పక్వాడ కార్యక్రమం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గఢ్





సరిహద్దు గ్రామమైన పైడిగూడెం గ్రామం రాజుగుంపు అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైర్ కుంజా సుశీల మాట్లాడుతూ బాల్య వివాహాలు లైంగిక వేధింపులు పిల్లల అక్రమ రవాణా పిల్లలపై కఠిన శిక్షలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు గర్భిణీస్త్రీలకి శ్రీమంతాలు నిర్వహించారు పోషన్ పక్వాడ ప్రోగ్రాం ఈ నెల ఎనిమిదవ తేదీ నుండి 23వ తేదీ వరకు జరుగుతాయని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల వెంకటేష్ అంగన్వాడీ టీచర్ కణితి పద్మావతి ఆశకార్యకర్త నక్క జ్యోతి పాఠశాల ఉపాధ్యాయుడు తల్లిదండ్రులు బాలల సంఘాల సభ్యులు యువజన సంఘ సభ్యులు మహిళా సంఘాల సభ్యులు స్వచ్ఛంద సంస్థలు ఎఫోర్ట్ క్రై సంస్థ శీలం లీలాఉదయశ్రీ గ్రామ పోలీస్ అధికారి గ్రామ పంచాయతి కార్యదర్శి రాంబాబు పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మెన్ కుర్సం ప్రసాద్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేగా పుట్టినరోజు వేడుకలు

సారపాక, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినుపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పుట్టినరోజు సందర్భంగా గురువారం అపార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సారపాకలో షిరిడి సాయి మందిరంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**- రౌడీషీటర్లకు సీఐ నాగరాజు కౌన్సిలింగ్**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : ఇటీవల భద్రాచలంలో హత్య చేసి జైలు శిక్ష అనుభవించి వచ్చిన రౌడీషీటర్లకు భద్రాచలం సీఐ నాగరాజు గురువారం పోలీసు స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పట్టణంలో ఎక్కడన్న గుమి కూడి ఉన్నా.. మద్యం మత్తులో తిరిగినా, ఎవరితో అయిన వాగ్వివాదానికి పాల్పడిన వదిలేది లేదని హెచ్చరించారు. మీపై అనునిత్యం పోలీసుల నిఘా ఉంటుందని, బహిరంగ ప్రదేశాలలో కానీ, రాత్రి వేళల్లో తిరిగితే వెంటనే పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, మీపై ఎవరైనా కక్ష కట్టి హాని తలపెట్టాలని చూస్తున్నట్లు ఎవరిపైన అయిన అనుమానం వస్తే వెంటనే పోలీసును ఆశ్రయించాలని సూచించారు. అంతేతప్ప మీకు మీరు సొంత నిర్ణయాలు తీసుకుంటే పోలీసు వారు తీసుకునే నిర్ణయాలను మీరు ఊహించలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.




# అట్టహాసంగా సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో నిర్వహించిన శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర చివరి రోజు అట్టహాసంగా ముగిసింది. ఉదయం 11 గంటలకు సమ్మక్క అమ్మవారిని గద్దెల వద్దకు చేర్చే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా, అనంతరం అమ్మవార్ల కళ్యాణం, ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు కార్యక్రమాలు మరియు అన్నప్రసాద వితరణ భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. మూడురోజుల పాటు జరిగిన ఈ జాతరలో భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలతో జాతర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస రెడ్డి, ఎండీ నవాబ్ పాల్గొన్నారు. అలాగే బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పట్టణ బీజేపీ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ముత్యాల చంద్రశేఖర్, బోడ సత్యనారాయణ, ఆవుల సుబ్బారావు, చెల్లుబోయిన వెంకన్న, రామాచారి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రీన్ భద్రాద్రి భద్రాచలం అధ్యక్షులు చిట్టే లలిత, ఆదివాసీ నాయకులు తెల్లం రమణయ్య, కొండ్రు వీరస్వామి, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు. జాతర నిర్వాహకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, సున్నం భూలక్ష్మి ్మ (17వ వార్డు సభ్యురాలు), కుంజా విశ్వశాంతి, కుంజా అంజలి, సవలం వంశీ, కోడి రాంబాబు, వీరమల్లు సత్యనారాయణ, తాటి రాజు, కోర్సా నాగరాజు, మోహన్ రావు, సోడి సావిత్రి, రుక్మిణి, కోడి తులసి, కణితి నవీన్ అలాగే దేవర బాలలు గుండోజు రాజీ, సొందే రాము, కారం మహి, వేక రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక బహిరంగ వేలం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గం పహాడ్ లో బుధవారం అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక స్టాక్ పాయింట్లను సీజ్ చేసి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేళలో భూకంపహాడ్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 25 డాక్టర్ల ఇసుకను వెంకటేశ్వర్లు 40 వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. రెడ్డిపాలెంలో నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ల ఇసుకను 25వేల రూపాయలకు పోతిరెడ్డి సుబ్బారెడ్డి దక్కించుకున్నారు. ఈ వేలంలో మొత్తం 65 వేల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి డిడి రూపంలో ట్రెజరీల లో రచ్చ చేయనున్నట్లు తాసిల్దార్ పేర్కొన్నారు.

# కార్మిక ప్రాంతంలో "మత్తు"..

- గుప్పుమంటున్న గంజాయి...
- నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలుగా...
- 8 ఇంక్లైన్ పార్కులో ఆకతాయిల వెకిలి చేష్టలు
- అడ్డుకట్ట వేయకపోతే యువత భవిష్యత్తు ఛిద్రం
- పోలీసులు గట్టిగా ఏర్పాటు చేయాలి

**రుద్రంపూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

కార్మిక ప్రాంతంలో గంజాయి గుప్పు ఉంటుంది... గంజాయి మత్తులో యువత భవిష్యత్తును చిత్తు చేసుకుంటున్నారు. నిర్మానుష ప్రాంతాలతో పాటు సమీప పార్కుల్లో ఇద్దరు ముగ్గురు గా చేరి గంజాయి సేవిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో కార్మిక ప్రాంతాల్లో ఇది మరి జోరుగా సాగుతోందని సమీపంలో అటవీ ప్రాంతం ఉండడంతో ఇక తమకు అడ్డు అదుపు లేకుండా యువత గంజాయి సేవిస్తూ ఆ మత్తులో జరుగుతున్నట్లు పలువురు వాపోతున్నారు. ఇదేమిటని ఎవరైనా అడిగితే వారిపై దాడులకు సైతం పాల్పడుతున్నట్లు గతంలో జరిగిన సంఘటనలు చెప్పకనే చెబుతున్నాయి. టీనేజర్లు మరి ముఖ్యంగా తొమ్మిది పదో తరగతి సర్వే మైనర్లు ఈ గంజాయి కి మరింత బానిసలుగా మారుతున్నారని స్థానికులు వాపోతున్నారు. స్కూళ్లకు వెళ్తున్నామని చెప్పి ఆకతాయిలతో కలిసి సమీప అటవీ ప్రాంతాల్లోకి వెళ్లి గంజాయిని సేవిస్తూ ఆ మత్తులో తాము ఏం చేస్తున్నామో కూడా తెలియని విచక్షణను కోల్పోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## - గుప్పుమంటున్న గంజాయి...

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణా జరక్కుండా అసలు ఇతర ప్రాంతాలలో నుంచి జిల్లాలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు అయితే ఏదో ఒక విధంగా చాప కింద నీరులా పోలీసు పోలీసుల కళ్ళు కప్పి కొంతమంది అక్రమార్కులు గంజాయిని తీసుకొస్తున్నారు. ప్రధానంగా పాన్ షాపులు, కూల్ డ్రింక్, షాపులు కిరాణా షాపులలో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గంజాయికి బానిస యువత ఎలాగైనా గంజాయి సేవించాలని వాంఛతో కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో అక్రమార్కులు, టీనేజర్లను టార్గెట్ చేసి వారి ఉచ్చులో బంధిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సేవిస్తే బాగుంటుందని ఆ మత్తు ఒకసారి పిలిస్తే స్వర్గంలో తేవచ్చు అని తెలిసి తెలియని వయసులో ఉన్న యువతకు నూరిపోస్తూ కొంతమంది అక్రమ వ్యాపారానికి వీరి భవిష్యత్తును నాశనం. ఇది కార్మిక ప్రాంతాలు మరి ఎక్కువగా సాగుతుందని రుద్రంపూర్ గౌతమ్ పూర్ ధన్ ప్రాంతాలకు సమీపంలోని పొలాలు అటవీ ప్రాంతం ఉండడంతో నిర్మానుష ప్రాంతాల్లోకి వెళ్లి రాత్రి పగలు తేడా లేకుండా గంజాయి సేవిస్తున్నట్లు పలువురు వాపుతున్నారు.


గౌతంపూర్ 8 ఇంక్లైన్ పార్క్ లో ఆకాతాయిలు తాగి పడేసిన గంజాయి...



రుద్రంపూర్ ఎర్రగడ్డ రోడ్‌లో తాగి పడేసిన గంజాయి సిగరెట్‌లు

## - జనావాసాల మధ్యలో "గంజాయి"

కార్మిక ప్రాంతంలో యువత మరీ బరితెగించి గంజాయి సేవిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు . కార్మిక ప్రాంతాలైన రుద్రంపూర్, గౌతమ్ పూర్ లో కొంతమంది బయట వ్యక్తులు వచ్చి గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రుద్రంపూర్ ఎర్రగడ్డ రోడ్ లో అదేవిధంగా గుండాల సాయమ్మ గుడికి వెళ్లే రోడ్డులో గౌతమ్ పూర్ లోని 8 ఇంక్లైన్ పార్కులో రుద్రంపూర్ నుండి లక్ష్మీపురం తండా వెళ్లే మార్గంలో కొంతమంది యువత సిగరెట్ రూపంలో గంజాయిని సేవిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అటుగా ఎవరైనా వెళ్తే మాత్రం ఆ మత్తులో వారు ఏం చేస్తున్నారో కూడా తెలియని విచక్షణను కోల్పోయి దాడులకు పాల్పడుతున్నట్లు పలువురు వాపోతున్నారు మధ్యలో దర్జాగా గంజాయి సేవిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి రుద్రంపూర్ పార్కు వద్ద కూడా ఇదే పరిస్థితి ఉందని కొంతమంది ఆకతాయిలు ఈ గంజాయి అన్నాను మరింత జోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

## - భయాందోళనకు గురవుతున్న స్థానికులు

ఇటీవల కాలంలో యువత గంజాయి సేవిస్తూ దాడులకు పాల్పడుతున్న సంఘటనలు ఎక్కువ కావడంతో స్థానిక ప్రజలు భయాందోళన గురవుతున్నారు రుద్రంపూర్ నుండి లక్ష్మీపురం తండా వచ్చే మార్గంలో కిలోమీటర్ల వరకు పొలాలు చెట్లు ఎక్కువగా ఉండటంతో కొంతమంది ఆకతాయిలు ఆ మార్గంలో బైకులు వేసుకొని వచ్చి సిగరెట్ తాగుతూ లక్ష్మీపురం తండా నుంచి రుద్రంపూర్ కు స్కూల్లో కాలేజీలకు వెళ్లే విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నట్లు తెలుస్తోంది కొంతమంది చిన్నపిల్లలను చూడకుండా బెదిరిస్తూ తరుముతున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు గతంలో ఎన్నడూ లేదని ఇటీవల కాలంలో ఇది మరి జోరుగా సాగుతుందంటూ వాపోతున్నారు.

## - పోలీసులు చర్యలు తీసుకోవాలి...

స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆకతాయిలు గంజాయి సేవించే వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని రుద్రంపూర్ గౌతంపూర్ లక్ష్మీ పురం తండా ప్రజలు కోరుతున్నారు. నిర్మానుష ప్రాంతాల్లో ఇద్దరు ముగ్గురు గా కూడి గంజాయి సేవిస్తూ ఒంటరిగా వెళ్లే మహిళలు విద్యార్థులను పై కామెంట్స్ చేస్తూ వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని కొంతమంది బెదిరిస్తున్నారని ఈ కారణంగా మహిళలు ప్రజలు బయటికి రావాలని ఇబ్బందులు గురవుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఉదయం సాయంత్రం వేళల్లో రుద్రంపూర్, గౌతంపుర్ లోని పార్కులు, ఎర్రగడ్డ సమ్మక్క సారమ్మ గద్దెలకు వెళ్లే రోడ్డు, గుండాల సాయమ్మ గుడికి వెళ్లే రోడ్డు, గౌతమ్ పూర్ లోని స్మశాన వాటికకు వెళ్లే రోడ్డుతో పాటు రుద్రంపూర్ నుండి లక్ష్మీపురంతండా కు వెళ్లే రోడ్డు ఈ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించాలని, ఎవరైనా ఆకుతాయిలు కనబడితే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# భద్రాద్రి దేవస్థాన నూతన ప్రధానార్చకుడికి సన్మానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి



వారి దేవస్థాన ప్రధాన అర్చకులుగా పదోన్నతిని పొందిన కోటి రామస్వరూప్ ఆచార్యులను గురువారం గ్రీన్ భద్రాద్రి సంస్థ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రామస్వరూప్ వంటి విశిష్ట అర్చకుడిని పదోన్నతి కలగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు చిట్టే లలిత, డా. పి. విజయరావు, లయన్ గాదె మాధవరెడ్డి,శ్రీనిధి సీత, కురిచేటి రజని, దారా నళిని, కపిల భారతి పాల్గొన్నారు.

# భద్రాచలం సబ్ జైల్‌లో మెగా హెల్త్ క్యాంప్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా భద్రాచలం సబ్ జైల్ లో మెగా హెల్త్ క్యాంప్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ.. అంటువ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.జిల్లా టీబీ పీపీఎం / ఏసీఎస్ఎం కో.ఆర్డినేటర్ సోమయ్య మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలు నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గటం, రాత్రులు చెమటలు పట్టడం, తగ్గినప్పుడు తెమడలో రక్తపు చారుల వంటివి ఉన్నట్లయితే వ్యాధి నిర్ధారణ కోసం దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళితే ఎక్స్ రే పరీక్ష,తేమాడ పరీక్ష నిర్ధారించి ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని నివారించవచ్చు అని తెలియజేశారు. మందులు వాడుతున్నంతకాలం ప్రతినెల రూ.వెయ్యి పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఖైదీలకు బీపీ, ఆర్‌బీఎస్, హెచ్ఐవీ, సైఫ్లిస్, హెచ్‌బీఎస్ ఏజీ1,2 క్షయ వ్యాధి అనుమానితులకు తెమడ శాంపిల్ సేకరించి (ఏఐ) అనుసంధానం కలిగిన ఎక్స్రే మిషన్ చాతి పరీక్ష నిర్వహించారు. అత్యంత ఆధునికమైన మిషన్‌తో కంటి పరీక్షలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మెడికల్ ఆఫీసర్ శరత్, ఏడీటీసీవో మెడికల్ ఆఫీసర్ డా.పావని, పీజీషియన్ డా.థంజిల్ ఎం.డీ, అప్తల్‌మోలజిస్ట్ డా.శ్రీనివాసరెడ్డి, సీహెచ్‌వో కోమల, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్, టీబీ అలెర్ట్ ఇండియా ఎన్‌జీవో కీ స్టాఫ్, సెక్యూర్ ఎన్‌జీవోస్ కీ స్టాఫ్, ఐసీటీసీ స్టాఫ్, ఎంఎల్‌హెచ్‌పీస్ ఏఎన్ఎం ఆశావర్కర్‌లు, సబ్ సెంటర్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

- వ్యవసాయ అనుబంధంగా త్వరలోనే గ్రామస్థాయిలో వాలంటీర్ల నియామకం
- పిఎసిఎస్, ఐకెపిల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- రైతుల వినతి నేరవేరస్తాని ఎమ్మెల్యే హామీ

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లి మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. వరి కోతలు సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులు దళారుల చేతిలో మోసపోకుండా న్యాయమైన కనీస మద్దతు ధరను పొందెందుకు రైతుల సౌకర్యార్థం.ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు కొబ్బరికాయలు కొట్టి గురువారం ప్రారంభోత్సవం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో అన్నపురెడ్డిపల్లి, గుంపెన, ఊటుపల్లి, నామవరం, తెల్లిజర్ల, అబ్బుగూడెం గ్రామాల్లో పేదరిక నిర్మూలన సంస్థ సారథ్యంలో ఇందిరా క్రాంతి పథంలోని గ్రామ సమైఖ్యల ఆధ్వర్యంలో కట్టుగూడెం, అన్నదైవం, జానకిపురం గ్రామాలతో పాటు పెంట్లం, నరసాపురం గ్రామాల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతుల ప్రయోజనార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున తక్కువ ధరకు కల్పిస్తున్న డ్రోన్ స్ప్రెయర్ సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. ఈ సందర్భంగా రైతులు విన్నవించుకున్న వినతులను నెరవేరుస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధంగా రైతులకు సహాయకర్తగా సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు చొప్పున వాలంటీర్లను నియమించి.జీతభత్యాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సమాలోచన చేసిందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏడీఏ రవికుమార్, ఎంఏఓ అనూష, ఏఈవో సంధ్య, తహశీల్దార్ స్వర్ణ, కో ఆపరేటివ్ సీనియర్ అసిస్టెంట్ బి ఆనందం, పిఎసిఎస్ సీఈవో కుంచారపు శ్రీనివాసరావు, ఐకెపి డిపిఎం నరసయ్య, ఏపిఎం నాగేశ్వరరావు, సాయి బాలాజీ మండల సమైఖ్య అధ్యక్షురాలు సీత, కార్యదర్శి పుష్ప, కోశాధికారి నాగరాణి,సిసిలు చింతయ్య, రాయల జ్యోతి, పలు గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు వేముల రమణ, నరేష్, పర్సా వెంకట్, రాంరెడ్డి, కట్ట శివ, దుబ్బాకుల రాము, పిఎసిఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఐకెపి సీఆర్పీలు, వివో అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.




# జిల్లా కేంద్రంలో హెచ్ఐవిఎయిడ్స్ అవగాహన ర్యాలీ

## - ర్యాలీని ప్రారంభించిన డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్




**కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అధ్యక్షతన గురువారం హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. డిఎంహెచ్ఓ లాంఛనంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పాత డిపో నుండి ప్రారంభమై కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా, విద్యార్థులు హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడానికి నినాదాలు చేశారు, సమాచార ఫలకాలను ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం, రైల్వే స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హెపటైటిస్ బి, హెపటైటిస్ సి లపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ముఖ్యంగా వివాహానికి ముందు స్వచ్ఛందంగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అన్ని పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులు మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్)లలో హెచ్ఐవి పరీక్షా సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఆయన తెలియజేశారు. విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు నర్సింగ్ కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి.జి.హెచ్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం మైత్రి క్లినిక్‌లు నిర్వహిస్తున్నారని, అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న జైళ్లలో హెచ్ఐవి, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి పరీక్షలు నిర్వహిస్తున్నారని కూడా ఆయన తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. ప్రసాద్ మాట్లాడుతూ... హెచ్ఐవి/ఎయిడ్స్‌తో ముడిపడి ఉన్న కళంకం, వివక్షపై దృష్టి సారిస్తూ ప్రసంగించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న హెచ్ఐవి సంబంధిత సేవలను కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధుల (ఎస్‌టిడిలు) గురించి యువతకు అవగాహన కల్పించడం, సమాజంలో చైతన్యం కలిగించేలా వారిని ప్రోత్సహించాలని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, కార్యక్రమ అధికారులు తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.






# మిషన్ భగీరథ పనుల పట్ల అధికారులు అలసత్వాన్ని వీడాలి

- తక్షణమే నూతన ట్యాంకును వినియోగంలోకి తేవాలి
- రామవరం ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరా చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు అందించాలని, ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికారులు ఏమాత్రం నిరక్ష్యం వహించకూడదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. షాబీర్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఉదయం రామవరంలోని కిన్నెరసాని, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను, నూతన ట్యాంకులను సిపిఐ ప్రతినిధి బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రూ. 125 కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని మంజూరు చేయించి, ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలని కృతనిశ్చయంతో ఉంటే, అధికారుల అలసత్వం వల్ల పనులు జాప్యం అవుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే పనులు పూర్తి చేసి నూతన ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఈ విషయమై ఎమ్మెల్యే ఇప్పటికే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పాత కిన్నెరసాని ట్యాంక్ ద్వారా సాయంత్రానికి నీళ్లు అందించాలని, అవాంతరాలు కలగకుండా స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పైప్‌లైన్ల కోసం తవ్విన శిథిలమైన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని ఆయన అధికారులను కోరారు. ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, కార్పొరేటర్లు సుధాకర్ రాజు, మునిగడప పద్మ, ఎర్రబెల్లి శంకర్, నాయకులు మర్రి గోపి, యూసుఫ్, మాటేటి గోపాల్, నగేష్, రమేష్, అంకుష్, గంటాడి కోటేశ్వరరావు, దుర్గయ్య, నాగరాజు, శివ, రాజు, జగ్గు, చందు తదితరులు ఉన్నారు.

# భూపోరాటాలకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత సిఆర్

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** దేశంలో భూపోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాధి కల్పించిన చంద్ర రాజేశ్వర్ రావు చిరస్మరణీయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు పార్టీ పితామహుడు చంద్ర రాజేశ్వర్ రావు వర్ధంతిని గురువారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ.. జమీందారీ కుటుంబంలో జన్మించిన రాజేశ్వర్ రావు, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించి దేశవ్యాప్త భూపోరాటాలకు నాంది పలికారని పేర్కొన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకు, ఉద్యమాలను అణచివేసే ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆరు దశాబ్దాల క్రితమే ఆయన ఖిజనసేవాదళ్ఖిను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రోజురోజుకూ పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మతోన్మాదం దేశానికి ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతాలు ఇస్తుండగా, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలోతొక్కి పాలనా సాగిస్తోందని విమర్శించారు. సుదీర్ఘకాలం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ, అత్యంత సామాన్యమైన జీవితాన్ని గడిపి నిరాడంబరతకు మారుపేరుగా సిఆర్ నిలిచారన్నారు. నేటి రాజకీయ వాతావరణంలో ఆయన విలువలు, క్రమశిక్షణ ఎంతో అవసరమని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రమణమూర్తి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

## - మేర సంఘం సంక్షేమ కోసం సిపిఐ నిరంతరం కృషి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



కులవృత్తుల పరిరక్షణకు వృత్తిదారులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల మేర సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలోనూ, బయటా వృత్తిదారుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్నారని, ఆయన నాయకత్వంలో వృత్తిదారుల అభ్యున్నతికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కులవృత్తులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, రెడీమేడ్ దుస్తుల వెల్లువతో కుట్టుపనిపై ఆధారపడ్డ వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన మేర కులస్థులు, నేడు ఆధునిక సాంకేతికత అందుబాటులో లేక ఆర్థికంగా వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వీరికి ఆధునిక కుట్టు యంత్రాలు, ఎంబ్రాయిడరీ మెషీన్ల కొనుగోలు కోసం రాయితీతో కూడిన రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ సంస్థల దుస్తులను కుట్టే బాధ్యతను స్థానిక మేర సంఘాలకే అప్పగించడం ద్వారా వారికి ఉపాధి భద్రత కల్పించవచ్చని సూచించారు. మేర కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి దర్జీకి ఉచిత బీమా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎల్లప్పుడూ వృత్తిదారుల పక్షాన ఉంటుందని, హక్కుల సాధన కోసం చేసే పోరాటాల్లో మేర సంఘానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మేడిశెట్టి శ్రీనివాస్, యేలేష్, రామగిరి మల్లేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు బండి నర్సింహా, దుర్గయ్య, బొంకూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు సన్మానం...

**చుంచుపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా చుంచుపల్లి మండల నూతన తహసీల్దార్ గా కె.నాగరాజు నియమితులయ్యారు. గురువారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి సంపత్, మేకల సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



# వనజీవి రామయ్య చిత్ర యూనిట్‌కి ఘన సన్మానం

**చుంచుపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ కు వనజీవి రామయ్య చిత్రంలో నటించినందుకు గాను ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గద్దర్ అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రశంసా పత్రం తో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ చిత్రంలో నటించినందుకు గాను విశ్వామిత్ర చౌహాన్ ను ఫారెస్ట్ కన్జర్వేటివ్ ఆఫీసర్ భీమా నాయక్ గారితో పాటు డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఖమ్మం జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనజీవి రామయ్య సతీమణి, వన జీవి రామయ్య చిత్ర డైరెక్టర్, చిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గం దేశానికే ఆదర్శం

- పెద్ద ఎత్తున రోడ్లు, రైల్వే లైన్ల నిర్మాణం
- వంగవీడు దగ్గర ఎత్తిపోతలతో ఎర్రుపాలెం మొత్తానికి సాగునీరు
- ములుగుమాడు సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







ఎర్రుపాలెం, ఏప్రియల్ 9. ప్రభాతవార్త: పెద్ద ఎత్తున రోడ్లు, రైల్వే లైన్ల నిర్మాణంతో దేశం మొత్తానికి మధిర నియోజకవర్గంతో అనుసంధానం అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో కట్టలేరు ఆనకట్ట, కాలువల మ రమత్తు పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. 2009 సమయంలో ఎర్రుపాలెం మండలానికి ఎరువుల లారీలు రావాలన్న వచ్చే పరిస్థితి లేకుండా పోయేది లారీలు వస్తే దిగబడి పోతాయన్న భయం ఉండేది. ఆనాటి నుంచి రోడ్లపై దృష్టి పెట్టి పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని రాబోయే రోజుల్లో పెద్ద మొత్తంలో రోడ్ల వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైరా నుంచి బోనకల్లు క్రాస్ రోడ్డు అక్కడ నుంచి మధిర అక్కడినుంచి ఎర్రుపాలెం. ఖమ్మం నుంచి బోనకల్లు మీదుగా ఎర్రుపాలానికి ఎటు చూసినా నాలుగు లైన్ల రహదారులు నిర్మాణం జరగనున్నయని తెలిపారు. పక్కనే ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అభివృద్ధి చెందితే చుట్టుపక్కర ప్రాంతాల నుంచి పాలు, ఇతర అవసరాలు ఈ ప్రాంతాల నుంచి వెళ్లాల్సి ఉంటుంది అందుకు గ్రీన్ ఫీల్డ్ హైవే, ప్రత్యేక రైల్వే ట్రాక్ అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కట్టలేరు ఆనకట్ట కాలువల మత్తు పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులకు సంబంధించిన క్యాలెండర్ ను రూపొందించి జిల్లా కలెక్టర్ కు తనకు పంపాలని సూచించారు. 201617 మధ్యకాలంలో రైతు ఆత్మహత్యకు పాల్పడితే లక్ష పరిహారం అందేది ఆ లక్ష కోసం చెప్పులు అరిగే తిరిగే పరిస్థితి ఉండేది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయబోతున్నామని ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం జరిగితే ఐదు లక్షల బీమా అందించనున్నట్లు తెలిపారు. 1971లో శీలం సిద్దారెడ్డి కాలంలో కట్టలేరు పనులకు శంకుస్థాపన జరిగింది ఆ తర్వాత 201314లో కొంత పని జరిగింది. కట్టలేరు ఆధునీకరణ పనులు చేయకపోవడంతో కాలువలు కూడికతో నిండిపోయాయి కట్టలేరు ప్రాజెక్టులోకి నీళ్ల వచ్చిన అవి పొలంలోకి వెళ్లే పరిస్థితి లేదు. మధిర నియోజకవర్గం మొత్తం వ్యవసాయంపై ఆధారపడింది. ఎరుపాలెం మండలంలో కట్టలేరు, మధిర బోనకల్లు మధ్య వైరా నది, చింతకాని ముదిగొండ మధ్య మున్నేరు ఉన్నాయి వీటికి ఆనకట్టలు కట్టి నీళ్లు పారిస్తే రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని మూడు నదులపై ఆనకట్టలు నిర్మించినట్లు తెలిపారు. కట్టలేరు మొదటి దశ అభివృద్ధి పనులకు 2013 14 లో 35 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆ తర్వాత 2014 తర్వాత రాష్ట్ర విభజన జరిగి కాళేశ్వరం తప్ప ఏ ప్రాజెక్టును ఆనాటి ప్రభుత్వం పాటించుకోలేదని తెలిపారు. కట్టలేరు మరమ్మతుల కోసం రెండో దశ కార్యక్రమంలో భాగంగా 36 కోట్లు మంజూరు చేసి కుడి ఎడమ కాలువల పూడికతీత, లైనింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 14.49 కిలోమీటర్ల కుడి కాలువ కింద, 3.84 కిలోమీటర్లు ఎడమ కాలువ కింద మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. ఎర్రుపాలెం మండలం సాగర్ కెనాల్ లిఫ్ట్ కాలువ కింద మూడో జోన్ లో వస్తుంది. సాగర్ నీళ్లు ఆంధ్రప్రదేశ్కు వెళ్లి తిరిగి తెలంగాణకు రావాలి అంటే చివరి భూములకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. మూడో జోడి నుంచి రెండో జోన్ తీసుకువచ్చేందుకు ద్వారా నీళ్లను లిఫ్ట్ చేసి వైరా చెరువులో వేయాలి కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం నిరక్ష ్యం చేసింది. మన ప్రభుత్వం రాగానే లిఫ్ట్ పండు వెంటనే ప్రారంభించాము గత ప్రభుత్వం సీతారామ పనులను కాలికి వదిలేస్తే మనం రాగానే రాజీవ్ కెనాలని 100 కోట్లు కేటాయించి ఎన్ఎస్పి కాలువ నీళ్లను వైరా చెరువు తరలించి వైరా నది వంగమూడు దగ్గర ఆనకట్ట కట్టి అక్కడినుంచి నీళ్లను లిఫ్ట్ చేసి ఎర్రుపాలెం మండలం మొత్తం సాగునీరు పారించి వ్యవసాయం అభివృద్ధి చేస్తే కుటుంబాలు ఎదుగుతాయి. ఎర్రుపాలెం మండలం మొత్తానికి శాశ్వత పరిష్కారం ఇది. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు విద్య ఈ ప్రాంతంలో అభివృద్ధి చందాలనే లక్ష ్యంతో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఆగ్రో పేస్ట్ స్మాల్ మరియు మీడియం ఇండస్ట్రియల్ పార్క్ రెమిడీచర్ల వద్ద ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచులు జూన్ రెండు నుంచి ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి అల్పాహారం మధ్యన్న భోజనం పథకాలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.




## అనంతారం ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ టీఎంహెచ్వో

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 9:



మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్వో సైదులు గురువారం సందర్శించారు. ఇటీవల గ్రామంలో జరిగిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రత్యేక గ్రామసభలో గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో పలువురు చనిపోయారని, మరికొందరు బాధపడుతున్నారని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు గ్రామస్తులు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో తగు చర్యలు తీసుకోవాలని ఫోన్లో మాట్లాడారు. ఈ మేరకు అడిషనల్ డీఎంహెచ్వో సైదులు, డాక్టర్ వెంకన్న ఎండి, జిల్లా ఎపిడమిక్ ఆఫీసర్ ఇమ్మాన్యేలు గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. సర్పంచ్ కొర్సా రమేష్, వైద్య సిబ్బంది, గ్రామస్తులతో మాట్లాడి కిడ్నీ వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించారు. దీంతోపాటు మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులను అధికారులు తనిఖీ చేశారు. వారి వెంట స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## అనంతారంలో మిషన్ భగీరథ పంప్ హౌస్కు నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 9:

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద 90వేల లీటర్ల సామర్థ్యం కలిగిన పంప్ హౌస్ నిర్మాణాన్ని నూతనంగా చేపట్టారు. ఈ పంప్ హౌస్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు 12 హెచ్ పి విద్యుత్ మోటార్లను వినియోగించాల్సి ఉంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేకంగా పవర్ లైన్ ఏర్పాటు చేసి నూతన ట్రాన్స్ఫార్మర్ ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్ ప్రారంభించారు. త్వరలోనే మిషన్ భగీరథ పథకం ద్వారా నల్లబండబోడు, గాంధీనగర్ పంచాయతీల్లో ఇంటింటికీ తాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ రవికుమార్, ఏఈ ప్రవీణ్, సిబ్బంది నాగరాజు, భాస్కర్ గ్రామస్తులు ఉన్నారు.



## మండలంలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ఆసుపత్రి పనుల పరిశీలన

### అనంతరం పెళ్లి వేడుకకు హాజరు





ముదిగొండ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ముదిగొండ మండలంలో గురువారం పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులు, సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పెద్దమండవ గ్రామానికి చేరుకున్న భట్టి విక్రమార్క, మోత్కుపల్లి మార్కెట్ డైరెక్టర్ సింగ్ లక్షి ్మ రామారావు కుమారుడు, బాణాపురం కాంగ్రెస్ గ్రామ నాయకుడు కళ్యాణం రాంబాబు మేనల్లుడు కృష్ణ ప్రసాద్ వివాహ కార్యక్రమంలో పాల్గొని వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, బుల్లెట్ బాబు, మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తి తీర్చిన సర్పంచ్

పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 09,ప్రభాతవార్త:

వేసవి తీవ్రత రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బసవతారకం కాలనీ సర్పంచ్ కాషామ్ ముందుకొచ్చారు. చలివేంద్రం ఏర్పాటు చేసి పాదచారులకు, ప్రయాణికులకు ఉచితంగా చల్లని నీటిని అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి కుండల్లో నీటిని నిల్వ చేసి, పర్యావరణానికి అనుకూలంగా సేవలను అందిస్తున్నారు. స్థానిక మహిళలు, పురుషులు కలిసి నీటిని పంచుతూ సేవాభావాన్ని చాటుతున్నారు. వేసవిలో ఇలాంటి




చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో ఉపయుక్తమని సర్పంచ్ ని కొనియాడారు. మండలంలో అని ప్రాంతాల్లో మరింత మంది ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆవాస విద్యాలయాల నిర్వహణపై కలెక్టర్ ఫైర్...

- తనిఖీలో గుర్తించిన లోపాలు..
- సిబ్బంది తీరుపై ఆగ్రహం
- ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీకి కలెక్టర్ ఆదేశం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత కొత్తగూడెంలో ఉన్న సమగ్ర శిక్ష పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర ఆవాస విద్యాలయం లను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షి ంచిన కలెక్టర్, విద్యార్థుల ప్రదర్శన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ స్థాయి పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత లోపాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిరక్ష ్యం సహించబోదని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కాంట్రాక్టు పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ పాఠశాలలో వీధి బాలలు, రక్షి ంచబడిన బాలలు, డ్రాప్ అవుట్ బాలలు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు. అయితే పర్యవేక్షణలో లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి...

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన...
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కొత్తగూడెంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో జరుగుతున్న లెవెలింగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ద్వారా భవనాల రూపకల్పన, విభాగాల వారీగా ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందించనున్న తరగతి గదులు, లైబ్రరీలు, బ్లాక్ రహదారులు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్ర సామగ్రి ఏర్పాటు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఘనంగా ప్రియదర్శిని సిల్వర్ జూబ్లీ వేడుకలు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల తన విద్యా సేవలో 25 వ సంవత్సరాలను విజయవంతంగా పూర్తి చేసుకుని వేడుకలను కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు హాజరై విద్యారంగంలో చేసిన సేవలను గుర్తు చేశారు. అలానే విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగితే విజయాలు తలుపు తడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నయీమ్ పాషా మాట్లాడుతూ... కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రతి విద్యా సంవత్సరంలో గోల్డ్ మెడల్స్ సాధించడమే కాకుండా క్రీడల్లో నైపుణ్యాన్ని కనబరుస్తున్నారు అని చెప్పారు. డైరెక్టర్ శ్రీరాముని చలపతిరావు మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను అభ్యసించి మారుతున్న సమాజానికి అనుగుణంగా జీవించాలని కోరారు. ఈ వేడుకలలో ఆకర్షణీయంగా ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ లక్ష్మీ ్మ శ్రావణి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమం ఆద్యంతం తమ పాటలతో విద్యార్థులు ఉత్సాహపరుస్తూ వేడుకలకు మరింత శోభను తెచ్చారు. ప్రసంగాల అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఉత్సాహ పరిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ టాపర్స్ కి ముఖ్య అతిథులు చేతులు మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మరో అతిథి మండవ సుబ్బారావు , వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పిడి కాసి మల్ల రమేష్, అధ్యాపకులు భద్రు, రఫీ, వేణు, శ్రీనివాస్, మాధురి, భారతి, జ్యోతి, ప్రగతి, జహేద, షర్మిల తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు

- కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి
- బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు : కలెక్టర్ అంకిత్
- చైల్డ్ రైట్స్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహణ




కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రతపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు బాలల హక్కులపై సమీక్ష సమావేశం గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్‌కు తెలియజేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు కీలకమని పేర్కొంటూ పోషకాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సా రి ం చా ల ని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్‌లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరమని తెలిపారు .జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాలసదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో బాలికలు ముందంజలో ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 23 తరువాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహాలు తదితర కేసుల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షి తమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ మెంబర్లు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**- భారత్ విద్యానికేతన్ కరస్పాండెంట్ డి.చంద్రమోళి**

**- ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:






ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయినుంచే మంచి క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందని భారత్ విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ డి.చంద్రమోళి అన్నారు. ఆయన గురువారం మణుగూరులోని శివలింగాపురం గ్రామంలో గల భారత్ విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా పాఠశాలను స్థాపించిన 30 ఏళ్ల కాలంలో ఎంతోమంది విద్యార్థులు చదువు పూర్తి చేసుకొని, నేడు అనేక రంగాల్లో అత్యుత్తమ స్థాయిలో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్నారంటే అది తమ పాఠశాలకు గర్వకారణమన్నారు. అన్నింటా మారుతున్న కాలానికనుగుణంగా పాఠశాలలో మార్పులు చేసుకుంటూ, అధునిక సాంకేతికతతో కూడిన అత్యుత్తమ విద్యను విద్యార్థులకు అందుబాటులో ఉంచడానికి తల్లిదండ్రులు అందిస్తున్న కృషి పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గతేడాది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుకు, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి పతకాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు అందరినీ ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. ఈ కార్యక్రమంలో భారత్ విద్యానికేతన్ స్కూల్ డైరెక్టర్ సత్యవతి, శ్రీవిద్య విద్యాసంస్థల డైరెక్టర్ నూకారపు రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం లక్ష్మణరావుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:



లయన్స్ క్లబ్ మణుగూరు, రైతుల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు రావును మణుగూరులోని డివి ఫంక్షన్ హాల్ లో ఘన సన్మానించారు.అనంతరం లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, రైతు, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కముజు చంద్రమోహన్ లు మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు వృత్తిలో విశిష్టమైన సేవలు అందిస్తూనే ప్రవృత్తిలో సామాజిక సేవ చేస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో ఆనందకరమైన విషయం అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు చేసి ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులు దొబ్బల వెంకటప్పయ్య, కుడితిపూడి కోటేశ్వరరావు, కుడితిపూడి వెంకటేశ్వరరావు, బొజ్జ త్రిమూర్తులు, లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు గాజుల రమేష్ కుమార్, గాజుల పూర్ణచంద్రరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, డాక్టర్ శశిధర్, దుగ్గి సతీష్, ఆడబాల నాగేశ్వరరావు, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:



ప్రతి ఒక్క విద్యార్థి ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకోవాలని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ, ఏ టి సిలో ఏర్పాటుచేసిన విద్యార్థుల యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం సాంకేతిక నైపుత నైపుణ్యతను పెంపొందించడం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో తాను కీలకపాత్రపోషిస్తున్నానన్నారు ప్రధానంగా విద్య అభివృద్ధి కోసం ఐటిఐ, ఏటీసీ, జూనియర్ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ వంటి కళాశాలల ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఐటీఐ ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మంచి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు తన సొంత ఖర్చులతో క్రీడా సామాగ్రి అందజేస్తామని తెలిపారు. తొలుత విద్యార్థులకు బిపిఎల్ సహకారంతో అందజేసిన నూతన యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి, ఎంపీవో వెంకటేశ్వరరావు, సిఐ నాగబాబు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ కొమరం జంపేశ్వరి, ఉప సర్పంచులు గాండ్ల సురేష్, బోడా శ్రీనివాస్ నాయక్, వార్డు సభ్యులు దుర్గ ఐటిఐ, ఏటీసీ ఉద్యోగులు జ్యోతి రాణి, అంకం నరసయ్య, గద్దె వెంకటకృష్ణారావు, మయ్య శ్రీనివాసరావు, వేణుగోపాల్ నాయుడు, పూర్ణచందర్రావు, మధు,అనిల్ కుమార్, చందు, అశోక్,శివాజీ, శివ, సుమంత్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేగా జన్మదిన వేడుకలు

పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 9:



బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను గురువారం పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇ బయ్యారం అడ్డరోడ్డులో గల ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రేగా కాంతారావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కత్తిరించి మిఠాయులు పంచారు.తమ నాయకుడు రేగా కాంతారావు భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ప్రజల మనలతో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భవాని శంకర్,దాట్ల వాసు బాబు, పొనుగోటి భద్రయ్య,పోలిశెట్టి సత్తిబాబు,కొండేరు రాము,బిఆర్ఎస్ పార్టీ తాజా,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా రేగా జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:



మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు గురువారం పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత బర్త్ డే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సి టైప్ లోగల బాల వెలుగు పాఠశాలలో విద్యార్థులకు బ్రెడ్, ఫ్రూట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, ముత్యం బాబు, వట్టం రాంబాబు, ఆడపా అప్పారావు, యాదగిరి గౌడ్, ఎడ్ల శ్రీనివాస్,ముద్దంగుల కృష్ణ,బీసీ సెల్ అక్కి నరసింహారావు,ఎస్సీ సెల్ వేర్పుల సురేష్, సర్పంచ్ జంపేశ్వరి, తిర్లాపురం ఉప సర్పంచ్ రాధ, వార్డు మెంబర్స్ ఎదలపల్లి శారద, నాగేంద్రబాబు, చెన్నకేశవులు, శీను, ప్రసాద్ కట్ట రాజ్ కుమార్,వనమాల రాంబాబు,మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు తదితరులు పాల్గొని పాల్గొన్నారు.




# సంఘ విగ్రహశక్తులకు సహకరించవద్దు

**- విద్యతోనే అభివృద్ధి సాధ్యం**

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు**

పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 9:



సంఘవిద్రోహ శక్తులకు సహకరించవద్దని ఏడోళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు వలస ఆదివాసి గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోనిఉప్పాక గ్రామ పంచాయతీలో గల వలన ఆదివాసీ గ్రామం అయిన ఎర్రగుంట లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏడుళ్ల బయ్యారం సి ఐ వెంకటేశ్వర రావు హాజరై గుత్తి కోయ గిరిజనుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులకి ఎలాంటి మద్దతు ఇవ్వకూడదని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి పౌరులుగా ఉంటూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారి కి ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని సూచించారు.విద్యతోనే ఏదైనా సాధించి అభివృద్ధి చెందటానికి సాధ్యం అవుతుందని సూచించారు.తల్లిదండ్రులు ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందుతూ తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు.గ్రామంలో చదువుకుంటున్న కొంత మందిని గుర్తించి వారిని ఆదర్శనంగా తీసుకోవాలని సూచిస్తూ విద్యార్థులను శాలువాతో సన్మానించారు.పిల్లలకి చదువు చెబుతున్న శాంతి టీచర్ ని ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలకి కావాల్సిన పలకలు,నోట్ బుక్స్, పెన్స్,పెన్సిల్స్ స్టేషనరీ సామానులు అందించారు.కార్యక్రమం లో ఏడుళ్ల బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసంపూర్తి డబుల్ బెడ్ రూం ఇళ్ళులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేటాయింపు

అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 09:



వెంకటాపురం గ్రామ పంచాయతీ లోని మామిళ్ళవాయి గ్రామంలో 2018 సంవత్సరంలో నిర్మించ తలపెట్టి అసంపూర్తి నిర్మాణంతో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను గురువారం మామిళ్ళవాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రజల్లో లబ్ధిదారులకు కేటాయించారు. వెంకటాపురం గ్రామపంచాయతీలోని మామిళ్ళ వాయి గ్రామంలో గురువారం ఇంచార్జి తహశీల్దార్ మణిధర్ గ్రామ ప్రజలతో గ్రామ పెద్దలతో సర్పంచ్ మడకం మూలమ్మ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ ఆధ్వర్యంలో మామిళ్ళ వాయి గ్రామంలోని అర్హులైన 26 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు.ఎంపిక అయిన లబ్ధిదారులు ఈ అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసుకోవచ్చుని,గృహ నిర్మాణ స్థితిని ప్రకారం లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించి మార్గదర్శకాలు ఇస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర రావు , గ్రామ పరిపాలన అధికారి,పంచాయతీ కార్యదర్శి కోడి నరేందర్,మాజీ ఎంపిటిసి బొర్రా శ్రీను బాబు,సోయం నాగేశ్వరావు కురుసం వసంతరావు,మడకం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఇల్లందు మండల సర్పంచుల సంఘం ఎన్నిక



**ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
మండలంలోని 29 గ్రామపంచాయతీల సర్పంచులు గురువారం సర్పంచుల సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా పాయం స్వాతి, ఉపాధ్యక్షుడిగా గుగులోతు నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా జరుపుల లక్ష్మణ్, కోశాధికారిగా ఈసం బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఈసాల సురేష్, గౌరవ సలహాదారుగా వల్లాల మంగమ్మ లను ఎన్నుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సర్పంచుల సంఘం మండల కమిటీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాయం లలిత, కుంజా సుగుణయ్య, చందావత్ రమేష్ బాబు, అజ్మీరా బిచ్చా, జరుపుల అంజలి, మోకాళ్ళ లావణ్య, అరేం ప్రియాంక, కోటి, శంకర్, సనప సావిత్రి, తాటి యశోద, ఎట్టి రమణ, పూనెం స్వర్ణలత, ముక్తి రమేష్, ముడు సరస్వతి, గోగ్గేల విజయకుమారి, దారావత్ సరోజ, వాంకుడోత్ భారతి, మచ్చా సాయమ్మ, బానోత్ శారదా, భూక్యా అనూష, ధనసరి స్రవంతి, బోడ కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, నాయకులు తాటి బిక్షం, మూతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వ అండ

**- 129 మందికి రూ.1.29 కోట్ల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం**

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల పెండ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ˘కల్యాణ లక్షి ్మ,˘షాదీ ముబారక్త్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రమంగా అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. మొత్తం 129 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 29 లక్షల 14 వేల 964 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా మాటలకే పరిమితమయ్యే విధానం తమది కాదని, ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెల రాజు, తహసిల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐలు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## మంగ్యా తండా స్కూల్లో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

**టేకులపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మంగ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గతంలో ఈ పాఠశాలలో పనిచేసి, అకాల మరణం చెందిన టీచర్ ఉమారాణి జ్ఞాపకార్థం ఆమె భర్త కరుణాకర్ రెడ్డి మంగ్యాతండా పాఠశాలలో కృష్ణశిలతో చేసిన శ్రీసరస్వతి అమ్మ వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, టేకులపల్లి ఎంఈఓ జగన్, సర్పంచ్ తారా చంద్, కాంప్లెక్స్ హెచ్‌ఎం మంగీలాల్ చేతుల మీదుగా విగ్రహా ఆవిష్కరణ జరిగింది. ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(ఎస్జీ ఎఫ్ )రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు, టైలు, బ్యాడ్జీలు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం మంగూలాల్, టీచర్ వీరన్నల సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, సిఆర్పి అబ్బయ్య, ఎస్జీఎఫ్ మెంబర్ నాగభూషణం, ఎండీఎం వర్కర్ అంలీ, స్వచ్ఛ మిత్ర జ్యోతి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం: ఇల్లందులో చైతన్యవంతంగా సాగిన పోషక పక్వాడ!

**- కౌన్సిలర్ శివ కిరణ్ ఆధ్వర్యంలో పోషక పక్వాడ**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**





నేటి బాలలే రేపటి పౌరులు.. వారు శారీరకంగా, మానసిక దృఢత్వంతో ఎదిగినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ఈ ఆశయ సాధనలో భాగంగా ఇల్లందు పట్టణంలోని 22, 24వ వార్డుల్లో ఖిపోషక పక్వాడఖి కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొర్లపాటి శివ కిరణ్ మాట్లాడుతూ, సమాజంలో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు నిశ్శబ్ద శత్రువులని అభివర్ణించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులు తాము తీసుకునే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "కేవలం కడుపు నింపుకోవడం ఆహారం కాదు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడమే అసలైన పోషకాహారం" అని ఆయన ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని, ఇతర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శనిగారపు శృతి కూడా పాల్గొని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నపిల్లల ఎదుగుదలలో శుభ్రత ప్రధాన పాత్ర పోషిస్తుందని, వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే అవగాహన తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. అయితే, ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ వేడుకగా కాకుండా, ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు తేవాలన్నది ప్రధాన ఉద్దేశం. గర్భిణులు సరైన పోషకాలు తీసుకోకపోతే, అది పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై జీవితకాల ప్రభావం చూపుతుంది. మారుతున్న జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, స్థానికంగా లభించే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు. ప్రజాప్రతినిధులు స్వయంగా వార్డుల్లో పర్యటిస్తూ ఇలాంటి చైతన్యాన్ని తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం, ఆరోగ్యకరమైన ఇల్లందు స్థాపనకు ఒక బలమైన పునాదిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ గుండె. ధనలక్షి ్మ,, అంగన్వాడీ టీచర్లు సక్కుబాయి, అరుణకుమారి, సరస్వతి, ఆశా వర్కర్ చెడుపాక కరుణ , స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**- పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి**

**గుండాల ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తక్షణమే పరిష్కరించి ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వం నిలబెట్టుకోవాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్ష క రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని, ప్రతి సంవత్సరం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు నాలుగు వేలు కల్పిస్తామని, అలాగే నిరుద్యోగులకు రుణాలు ఇస్తామని దరఖాస్తులు తీసుకొని నేటి వరకు ఇవ్వలేక పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి జాబ్ కేలండర్ ప్రకటిస్తామని ఇప్పటివరకు ప్రకటించక లేకపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ )గుండాల మండల అధ్యక్ష, కార్యదర్శులు తాటి రమేష్, కల్తీ ప్రమోద్, మండల నాయకులు మోకాళ్ళ పోతయ్య, అరెం రామారావు, ఈసం సుధాకర్, ఇసం రమేష్, కల్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బేతంపూడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బోడు గ్రామం నందు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. గతంలో మండల కేంద్రమైన టేకులపల్లిలో మాత్రమే కొనుగోలు కేంద్రం ఉండేదని, రైతులకు రవాణా ఇబ్బందులు ఉండకూడదు అనే ఉద్దేశంతో బోడు గ్రామంలో కూడా ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సహకారంతో నేడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని, సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు, వడ్లకు బోనస్, మద్దతు దర కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ , మండల ఏవో అన్నపూర్ణ , సీఈఓ చారీ , బోడు సర్పంచ్ పోదెం స్వరూప, సర్పంచులు సురేష్, కోరం హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు, రమేష్, సర్దార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారంలో కొర్రాజుల జాతర ఉత్సవాలు

**దమ్మపేట, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని మల్లారం గ్రామ ఆదివాసి నాయకపోడు పెద్దలు, యువత ఆధ్వర్యంలో శ్రీ కొర్రాజులు, పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరిగే ఈ



జాతరతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభను నింపింది. ఇందులో భాగంగా గత 3 రోజులుగా నాయకపోడు సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు సాగాయి. ఉత్సవంలో భాగంగా శనివారం సాయంత్రం సరువులు అరణ్యం నుండి బయలుదేరి మల్లారం కాలనీకి చేరుకోవడంతో భక్తుల కోలాహలం నెలకొంది. ఆదివారం ఉదయం దేవతామూర్తులకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన నిప్పుల గుండం కార్యక్రమం ఆదివారం భక్తి ప్రపత్తుల మధ్య జరగనుందని కావున నాయకపోడు సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ జాతరలో గ్రామ పెద్దలు, యువకులు పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొననున్నారు.

## పేటలో రేగా జన్మదిన వేడుక

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

మండల కేంద్రం అశ్వారావుపేటలో బిఆరఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా



కాంతారావు జన్మదిన వేడుకలను స్థానిక బిఆరఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి!!ప్రసాద్ నివాసంలో బిఆరఎస్ నాయకులు కేక్ కట్ చేసి రేగాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాని పద్మ, చంద్రమోహన్, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, వగ్గెల పూజ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో 108,102 వాహనాల తనిఖీ

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

అశ్వారావుపేట మండలంకు సంబంధించిన 108,102 వాహనాలను గ్రీన్ ఇండియా హెల్త్ సర్వీస్ ఆడిట్ అధికారి కిషోర్ గురువారం తనిఖీ చేశారు. భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ ఎక్స్టూటివ్ మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తనిఖీలు జరిపారు. 108 వాహనంలో ఉన్న పరికరాలు, మందులు, బీపీ ఆపరేటర్ లు, ఆక్సిజన్ మిషన్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పైలెట్ లు బండి దగ్గర ఉండి ఫోన్ వచ్చిన క్షణాలలో బయలుదేరి రోగులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని, తగిన సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఎంటి దీప్తి, పైలెట్ హరీష్‌లు పాల్గొన్నారు.



## మహిళ ఆరోగ్యమే ప్రధానం: సర్పంచ్ రమాదేవి

**దమ్మపేట, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

మహిళ ఆరోగ్యమే ప్రధానం, సంరక్షణ సమాజానికి కీలకమని సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పేర్కొన్నారు. గురువారం విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో



పాల్గొన్న పంచాయతి కార్యదర్శి బండి అనంత కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం, పారిశుధ్యం, పోషకాహార సమస్యలపై చర్చించే ఈ సమావేశం పరిష్కార దిశగా ఆశాలు, ఎ.ఎన్.ఎం లు, అంగన్వాడి టీచర్ లు, పంచాయతీ సభ్యులు సమన్వయం తో పనిచేయాలన్నారు. సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, యుక్త వయస్సు బాలికలు, మహిళలు మంచి ఆహారం తీసుకుంటూ రక్తహీనత లోపించకుండా జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. గ్రామంలో ఆశాలు, ఎ.ఎన్.ఎం ల పని తీరు ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కార దిశగా ఆశాలకు సూచనలు ఇచ్చి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమాంబ తదితరులు పాల్గొన్నారు.

## పేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా కంచర్ల భాస్కరరావు ఏకగ్రీవ ఎన్నిక

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా కంచర్ల భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



గురువారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష ఎన్నిక జరిగింది. ఈ నేపథ్యంలో పట్టణంలోని చంద్రమోటర్స్ (హీరో షోరూమ్) యజమాని కంచర్ల భాస్కరరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ఏకగ్రీవంగా ఎన్నికైన భాస్కర రావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో పలు దుకాణదారులు, ఆర్యవైశ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పంచాయితీలో ముమ్మరంగా బోర్ల మరమ్మత్తు పనులు

**తల్లాడ, ఏప్రిల్ 09, (ప్రభాతవార్త)**

తల్లాడ మేజర్ పంచాయితీలో తాగునీటి పథకాలపై తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో తాగు నీటికి ఇబ్బంది లేకుండా సిబ్బందితో మండుటెండను సైతం లెక్కజేయకుండా దగ్గరుండి బోర్ల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారు. గత వారం రోజుల నుండి బోర్ల మరమ్మత్తుల కార్యక్రమం ఊపందుకోగా, సిబ్బందితో దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు కూడా సర్పంచ్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.






## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 9 (ప్రభాతవార్త :**

దమ్మపేట మండల 108 అంబులెన్స్ సేవలను జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాదు నుండి వచ్చిన ఆడిటర్లు



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆడిట్ సూపర్వైజర్ కిషోర్ పాల్గొన్నారు. అంబులెన్స్ లో ఉన్న మెడికల్ పరికరాల పనితీరు, మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, నిర్వహణ రికార్డులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే అత్యవసర కేసుల నిర్వహణ విధానం, సేవల సమయపాలన, సిబ్బంది పనితీరును కూడా సమీక్షించారు. మందుల నిర్వహణ సక్రమంగా ఉండటం, మెడికల్ పరికరాలు సమర్థంగా పనిచేయడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును మెచ్చుకుని, ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 మేనేజర్ మనోహర్, ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాము, వాహన పైలెట్ లాల్‌సింగ్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పథకాలు

**తల్లాడ, ఏప్రిల్ 09, (ప్రభాతవార్త**

తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు భగవద్గీత కంఠస్థ




పోటీలలో బంగారు పథకాలు సాధించారు. అవధూత దత్తపీఠం మైసూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ భగవద్గీత ఆన్‌లైన్ పోటీలలో 8 మంది విద్యార్థులు 18 అధ్యాయాలు, 738 శ్లోకాలను పఠించి, భగవద్గీత పోటీలలో విజేతలుగా నిలిచారని మే 10న గణపతి సత్యానంద స్వామి చేతుల మీదుగా అందుకోనున్నారని కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి తెలిపారు. వీరికి ఉపాధ్యాయిని శ్వేత శిక్షణనివ్వగా, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు విద్యార్థులను అభినందించారు.

## పోట్రు రంగారావుపై దేశ ద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

**తల్లాడ, ఏప్రిల్ 09, (ప్రభాతవార్త**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి పోట్రు రంగారావుపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన దేశ ద్రోహం కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ జిల్లా నాయకులు షేక్ లాల్‌మియా, కొండే వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచి పెడుతూ నిత్యం పేద ప్రజలకు, ఆదివాసీలకు మద్దతుగా ఉన్న రంగారావుపై దేశ ద్రోహం కేసు విధించడం దుర్మార్గ చర్యగా అభివర్ణిస్తూ కేంద్ర ప్రభుత్వం కేసు ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి. శ్రీనివాసరావు, గొడ్డ పుల్లమ్మ, జాని, వీరభద్రం, రాంబాబు, నర్సింహారావు, వెంకులు, పుల్లయ్య పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోనే పాఠశాలల్లో విద్యార్థుల నమోదు

### అభ్యసనా ప్రక్రియలు నిర్వహించాలిమానిటరింగ్ అధికారి

*కారేపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు నమోదు పెరుగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు.అకాడమిక్ సందర్శనలో భాగంగా



గురువారం సింగరేణి మండల పరిధిలోని తొడితల గూడెం ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల పంతులు నాయక తండా పాఠశాలల్లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సందర్శించారు.పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసి బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించి విద్యార్థులతో తర్వాత ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ అయ్యారు.ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా అమలు పరచబడుతున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఫైవ్ ప్లస్ వన్ సిస్టం అమలులో ఉందని,తరగతి బోధన అభ్యసన ప్రక్రియలో పాఠ్యపుస్తకాలను వర్కు బుక్కులను కోఆర్డినేట్ చేసు కుంటూ తమ తమబోధన అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని సూచిం చారు. తద్వారా మాత్రమే పిల్లలకు అభ్యాసం పెరుగుతుందని చెప్పారు. అదేవిధంగా తరగతి గదులలో జరిగే నాణ్యమైన బోధన ద్వారా మాత్రమే విద్యార్థులు వారి తల్లిదండ్రులు బడుల వైపు ఆకర్షితమవుతారని తద్వారా బడులలో నమోదు పెరుగుతుందని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ నల్లమోతు శైలజ

*వైరా టౌన్ ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామంలోని 15 అవార్డు అంగన్వాడీ కేంద్రాన్ని అవార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టిక పదార్థాలు సక్రమంగా



అందిస్తున్నారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు బాలామృతం పంపిణీ ఏ విధంగా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానాని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాలు అందించాలని బాలామృతం కోడిగుడ్లు సక్రమంగా అందించాలని ఆమె సూచించారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పోటు రంగారావుపై మోపిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి...

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

*కొణిజర్ల ఏప్రిల్ 09ప్రభాత వార్త :*

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయినా పోటు రంగారావు మీద కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఇన్వె గేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ పెట్టిన దేశద్రోహం. ఉప. ఇతర కుట్ర కేసును వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం రామ నరసయ్య నగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అమీషా. మోడీ అనుసరిస్తున్న ప్రజా





వ్యతిరేక విధానాల మీద దేశ సంపదను ఆదాని. అంబానీలకు దోచుపెడుతూ ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం కుట్ర కేసులను ప్రశ్నించిన. వ్యతిరేకిస్తున్న నిరసన తెలియజేసినందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా ఏ దింపులకు గురి చేస్తుందని వారు విమర్శించారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ. ప్రజా సమస్యల మీద పోరాడుతుందని. పాలకవర్గాల పెట్టుబడిదారి వర్గాలను ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతెన్నెలను ప్రజలకు ఎవరు ఇస్తూ చైతన్ పరుస్తుందన్నందుకు తప్పుడు కేసులు బనాయించి జైల్లో బంధించటానికి పూనుకుందని వారు విమర్శించారు. సాయిబాబా. ఉమర్ ఖలీదు. హరగోపాల్. విమలక్క. గాదె అన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం దేశద్రోహం కేసులు మోపిందని. ప్రజా పోరాటాలకు బెదిరి పాలకవర్గాలు వాటిని ఎత్తివేశాయని వారు తెలిపారు. ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే న్యూస్ను కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉపా కేసు మోపిజిఎల్ లో బంధించిందని ఈ చర్య అప్రయసామికమైందని వారు విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి ఇప్పుడు ఉద్యమంలో పిడిఎస్యు.. పి ఓ ఎల్ ప్రజాపంథా విప్లవ పార్టీ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పోరాటాల్లో పాల్గొన్నారు తెలియపరిచారు అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు అక్కడ చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర కేసులు బనాయిస్తోందని ఇది దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు కేంద్ర ప్రభుత్వం బనాయించిన దేశద్రోహం ఉపా లాంటి కుట్రపూరితమైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు గుగులోతు శివ, గోగుల సోములు, గండికోట రమేష్,గోగుల ఎంకన్న, ఆలకుంట ఎంకన్న,ఎత్తర రమేష్, బుజ్జిబాబు,ఎంకన్న పాల్గొన్నారు

## ముచ్చర్లలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ జాయ్ లూసీ

*కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం శంకుస్థాపన చేశారు.గ్రామ రైతులు పంట చేలకు వెళ్లేం దుకు అవసరమైన ఫార్మేషన్ రోడ్డు పను లకు శ్రీకారం చుట్టారు.పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన్నాథ్ తండా రోడ్డు వరకు గ్రా వెల్ రోడ్డు ఫార్మేషన్ పనులను ప్రారంభిం చిన ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఎన్.అశోక్, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ,వార్డు మెంబర్లు మూడ్ మహేందర్, చిట్టిపోతుల విజయలక్ష్మి ్మ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ తీర్థాల చిదంబర రావు, గ్రామ పెద్దలు మోత్కూరి సీతయ్య, సతాకోటి హనుమంతరావు, సతాకోటి వీర చందర్రావు, కాకర్ల వెంకటేశ్వర్లు,వరి కొల్లు రామకృష్ణ, శతకోటి సత్యనారాయ ణ,సిరిపురపు ప్రభాకర్ రావు,కోల వెంకటే శ్వర్లు, రేగళ్ల రాము, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల,పంచాయతీ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం

*కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి ఎస్సీ కాలనీలో గురువారం ముత్యాలమ్మ గుడి పున్న నిర్మాణ పను లకు శంకుస్థాపన జరిగింది.కాలనీలో దశాబ్దాల క్రితం నిర్మించిన ముత్యాలమ్మ గుడి శిధిలావస్థకు చేరడంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అసౌకర్యంగా ఉండటంతో కాలనీవాసులు అంతా నిర్మాణానికి పూనుకున్నారు.సు మారు ఐదు లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న గుడి నిర్మాణం కోసం గత రెండు రోజులుగా మహంకాళి రాజశేఖర్ శర్మ అవధాన ఆధ్వర్యంలో పూజా కార్యక్ర మాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామ దేవత కు మందిర నిర్మాణం చేపట్టి పూజలు నిర్వహించినట్లయితే గ్రామం సు భిక్షంగా ఉంటుందని తలంపుతో కార్యక్ర మాన్ని చేపట్టినట్లు కాలనీ వాసులు తెలి పారు.ఈ కార్యక్రమంలో కన్నమాల చెన్న య్య,కామా వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,మేదర భిక్షం, వెంకన్న,లక్ష్మ్య, మధు,రాజు,ముత్తయ్య తదితరులు పా ల్గొన్నారు.











## చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలి.

### ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు త్రాగునీటి సమస్య.

### వేసవి దృష్ట్యా.. ప్రజల విజ్ఞప్తి.

*ఏన్కూరు,ఏప్రిల్ 09, ప్రభాతవార్త :*

వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఏనుకూరు మండలం లోని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు





చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.మండలంలోని ప్రభుత్వ కార్యా లయాలకు.. ప్రతిరోజు అనేక మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుం డగా..వారికి సైతం త్రాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతు న్నారు. ప్రత్యేకంగా మం డల ప్రజా పరిషత్తు కార్యాలయం. .మండల తహసి ల్దార్ కార్యాల యం.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ప్రదేశాలలో త్రాగునీ టిని ఏర్పాటు చేయక పోవ డం వలన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.వేడి తీవ్రత అధికంగా ఉన్న ఈ కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే.. ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అంటున్నారు.సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చలివేంద్రాలు ఏ ర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు విజ్ఞ ప్తి చేస్తున్నారు. చీచీ

## ప్రభుత్వం మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు చేయాలి

### కొనుగోలు చేయకపోతే దశలవారీగా ఉద్యమం చేపడతాం...

*వైరా టౌన్ ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)*

వైరా మండల పట్టణ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ గురువారం తాసిల్దార్ సురేష్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావ్. మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సుమారు 17,500 హెక్టార్లో వరి సేద్యం చేస్తున్నారని అదేవిధంగా నియోజకవర్గ వారి మొక్కజొన్న విరివిగా పండిస్తారు అని. ఈ ప్రాంత రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు ప్రభుత్వమే స్వయంగా ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలని. ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాసిల్దారు సురేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు షేక్ లాల్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్, జిల్లా నాయకులు కామినేని శ్రీనివాసరావు, తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు చిలక చిన్న కోటయ్య, మాదినేని దుర్గాప్రసాద్, తాటిపూడి మాజీ సర్పంచ్ భద్రయ్య, ఉపసర్పంచ్ సత్యానందం, కారుకొండ బోస్,గుజ్జర్లపూడి దేవరాజ్, నూకల ప్రసాద్ రావు, నూకల వాసు, రామకృష్ణ, విజయరాజు, కనకరత్నం, కొల్లా రాంబాబు, వీరన్న బాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం..

**- కొనుగోలు కేంద్రాల్లో ఏఎంసీ చైర్మన్ దోమ..**

**సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందని సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తెలిపారు. సత్తుపల్లి ,ఏంసూరు, మండలాల్లోని 10 గ్రామాల్లోని ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు గిట్టిబాటు ధర కల్పించాలని స్వయంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల ముంగిటనే ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని ఇట్టి కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన మేరకు ధాన్యాన్ని ఎండబెట్టి తాలు, చెత్త ,మట్టి పెడ్డలు, రాళ్లు, లేకుండా శుభ్రం చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు చైర్మన్ దోమ ఆనందు బాబు సూచించారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వంగా కొనసాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఎన్నో సంక్షేమ



పథకాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సత్తుపల్లి మండలంలో కిష్టారం, చెరుకుపల్లి ,రేజర్ల, అయ్యగారుపేట, గ్రామాల్లో ఐకెపి, (పిఎసిఎస్) సొసైటీల ద్వారా ఏంసూరు మండలంలో లచ్చన గూడెం, భీమవరం, చౌడవరం తండా, కల్లూరుగూడెం ,రామన్నపాలెం, గ్రామాల్లో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు కేంద్రాలని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. రైతులు మధ్య దళారుల బారిన పడకుండా ప్రభుత్వం సన్న వడ్లుకు క్వింటాకు రూ వేల 2,389రూపాయలు చొప్పున, కామన్ గ్రేడ్ కింటాకు 2,369 రూపాయలు చొప్పున ప్రభుత్వం గిట్టిబాటు ధర కల్పించినందున ఇట్టి కేంద్రాల కు రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించుకొని లబ్ధి పొందాలని చైర్మన్ దోమ ఆనందు బాబు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాష , బొంతు సుమలత వేణు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ చైర్మన్ చల్ల గుండ్ల కృష్ణయ్య, సొసైటీ సీఈవో వీరస్వామి, సతీష్, కిష్టారం రేజర్ల సర్పంచులు నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, భీమిరెడ్డి అరుణ, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, అయ్యా గ్రామాల సర్పంచులు, సొసైటీ సీఈవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## జన గణనపై వార్డు అధికారులకు అవగాహన..

**సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఆదేశాలు మేరకు సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జనగణలో భాగంగా వార్డుఅధికారులకు గురువారం మున్సిపల్ కమిషనర్ ఏ నరసింహం అవగాహన ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలోని 300 కుటుంబాలు లేదా 750 800 జనాభా వరకు ఒక ఎన్యుమరైటర్ కో కేటాయించే విధంగా హౌస్ విజిటింగ్ బ్లాక్ తయారు చేయవలసిందిగా వార్డ్ అధికారులకు కమిషనర్ నరసింహ అవగాహన కల్పించారు. సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్, టిపి బిఓ స్నేహిత, వార్డ్ అధికారులు బిల్లు కలెక్టర్లు హాజరైన వారిలో ఉన్నారు.



## రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**

**- పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిరక్ష ్యం వహిస్తుందని పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం విషయంలో, ప్రారంభించిన కేంద్రాల్లో దాన్యం కాటాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై నిరసిస్తూ తహసీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష ్మణరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అనేక అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నాటినుండి రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టి, బోనస్ ఎగ్గొట్టి, రైతులకు కనీసం యూరియా కూడా ఇవ్వకుండా మోసం చేస్తూ వస్తుందని, నేడు కనీసం రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను కొనే స్థితిలో కూడా ప్రభుత్వం లేదని ఆయన అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. కొనుగోలు కేంద్రాలను మండల పరిధిలోని కొద్ది గ్రామాల్లోనే ప్రారంభించారని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతాంగం



గత నెల రోజుల నుండి వరి కోతల కోస్తున్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండటం వలన రైతాంగం ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని లక్షలాది రూపాయలు నష్టపోయారని అన్నారు. ఇంతవరకు అనేక గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కూడా లేదని, ప్రారంభించిన కేంద్రాల్లో దాన్యం కాటాలు వేసే పరిస్థితి లేదని, కాటాలు వేయమని ఆదేశాలు లేవని, ధాన్యాన్ని ఏ మిల్లులకు పంపించాలనేది కూడా అధికారుల నుండి సమాచారం లేకుండా కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించారని, ఇది చేతకాని ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇకనైనా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వెంటనే కాటాలు ప్రారంభించి మండల రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, కోటగిరి సుధాకర్ బాబు, సర్పంచులు బానోత్ పాప, మందడపు అశోక్ కుమార్, కొంగల రాంబాబు, ఎరమల శ్రీనివాసరెడ్డి, కొప్పుల రంగారావు, ఆళ్ల రాంబాబు, ముత్తుం పురుషోత్తం రావు, ఏటుకూరు చిన్నబాబు, మల్లెల సతీష్, గుణగంటి లక్షీ ్మనారాయణ, వేముల బాబురావు, వంగా చిన్న పండు, వేముల సురేష్, కోమటి ప్రసాద్, మోరంపూడి మధు, పోతురాజు కృష్ణారావు, వర్దెబోయిన నాగేశ్వరరావు, ఏటుకూరు వెంకట అప్పారావు, పొట్లపల్లి శివశంకర్, పొట్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 16కు పొడిగింపు

**- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు**

ఖమ్మం ఏప్రిల్ 9, ప్రభాత వార్త :ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకం ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు నవీన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా (ఇంటర్నెట్/మీసేవ కేంద్రాల ద్వారా) ఆన్లైన్లో సమర్పించాలని, ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఏప్రిల్ 16 లోపు సంబంధిత పత్రాలు జతచేసి సమర్పించాలని సూచించారు.




## నోటీసు బోర్డుపై రవాణా రంగం యువతి యువకుల మెరిట్ జాబితా....

**సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలములోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతీ యువకులు స్వయం ఉపాధి పొందుటకు, ఎస్సీ కార్పొరేషన్( 2025 26) యూనిట్ల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అట్టి దరఖాస్తుదారులలో రవాణా రంగం నకు సంబంధించి ఈవి రెండు చక్రాల వాహనాలు ఈవి మూడు చక్రాల వాహనాలు కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల యొక్క మెరిట్ లిస్టును మండల పరిషత్ కార్యాలయము సత్తుపల్లి నందు ప్రదర్శించడం జరిగింది అని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు గురువారం పత్రికలకు తెలిపారు. కావున దరఖాస్తుదారులు అట్టి లిస్టులను ఒకసారి పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరములు ఉన్నచో శుక్రవారం పదవ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు ఈ కార్యాలయమునకు తెలియజేయవలసినదిగా ఎంపీడీవో కోరుతున్నారు.

## విద్యుత్‌కు అంతరాయం కల్పించే ముందు సమాచారం ఇవ్వండి

**- విద్యుత్ అధికారులను కోరుతున్న కల్లూరు మండల ప్రజలు**

**కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

ఒక పక్కమండే ఎండలు తీవ్రంగా ఉంటే విద్యుత్ అధికారులు కరెంట్ కటింగ్ చేస్తున్నారని కల్లూరు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయం, సందర్భం లేకుండా విద్యుత్ అధికారులు విద్యుత్ కు అంతరాయం కలిగిస్తున్నారని, ఏదైనా వర్క్ ఉంటే ముందుగా ఇన్ఫర్మేషన్ ఇచ్చి విద్యుత్ ను నిలిపి వేస్తున్నాము అని ప్రకటన ఇచ్చి మరమ్మత్తు చేస్తే బాగుంటుందని అంటున్నారు. గురువారం ఉదయం నుంచి ఎక్కువ సార్లు కరెంట్ కటింగ్ చేయటం వలన చేతివృత్తుల వారు, కంప్యూటర్ సిస్టం మీద వర్క్ చేసేవారు తీవ్ర ఇబ్బంది గురి అయ్యారని, ఈ విషయాన్ని గమనించి విద్యుత్ అధికారులు ఏమైనా మరమ్మతులు ఉంటే ముందుగా తెలియపరిచాలని కల్లూరు మండల ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల నీటి సమస్యను పరిష్కరించాలిమున్సిపల్ చైర్మన్ కి వినతి

**కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**



కల్లూరు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గత కొంతకాలంగా నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని పరిష్కరించాలని కోరుతూ గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది కలిసి కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ చైర్మన్ కి సమస్యను వివరిస్తూ పాఠశాలలోని మోటారు బోరు గత మూడు నెలల నుండి పనిచేయకపోవడం వల్ల 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 85 మంది విద్యార్థినులు నీటి కోసం అల్లాడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినులందరూ ఒకే ఒక చేతి పంపు (హ్యాండ్ పంపు)పై ఆధారపడాల్సి వస్తోందని, చిన్న పిల్లలు నీటిని తోడుకోవడం వల్ల తీవ్ర శారీరక శ్రమకు గురవుతున్నారని పేర్కొన్నారు. స్నానాలకు, మరుగుదొడ్లకు నీరు సరిపోక విద్యార్థినులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ సానుకూలంగా స్పందించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థినుల ఇబ్బందులు తొలగించేలా తక్షణమే బోరుకు మరమ్మతులు చేయిస్తామని లేదా కొత్త బోరు వేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

# ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):*

ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. గురువారంనేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం స్థానిక మండల తహసీల్దార్ జి.రాంప్రసాద్ కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో జాప్యం చేస్తుందని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతోరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు.ఇప్పటికే 50 శాతం వరి కోతలు పూర్తయిన కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన చెప్పారు.రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి కృ, నాచేపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, మండల బిఆర్ఎస్ నాయకులు లింగం యలమంద, సోడెపొంగు ఈశ్వరి, ఎస్.కే హుస్సేన్, రేపాకుల సూరయ్య, దేవరశెట్టి లక్ష్మణరావు, మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు సోడెపొంగు ప్రశాంత్, పగిడికత్తుల శ్రీకాంత్, ముప్పవరపు కిషోర్,పగిడికత్తుల సిద్ధు, బొనిగల భార్గవ్, జిల్లపల్లి గోపాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



# దళితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**కేవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 9(ప్రభాతవార్త):*

రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు కేవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమ య్యాయని విమర్శించారు. అనేక దళితవాడలలో నేటికీ ప్రజలు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్ట డంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని ఆయన చెప్పారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో అణగారిన వర్గాల ప్రజలంతా అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్టాలిన్, నాయకులు నూకల కృష్ణయ్య, కల్యా కోటేశ్వరరావు, అజయ్ కుమార్, ఉపేందర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# చేపలసాగుపట్ల నైపుణ్యం పెంచుకోవాలి..

*కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :*

చేపల సాగుతో పెంపకదారులు లాభాలు గడించాలని శాస్త్రవేత్తలు సూచించారు. మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట, వనపర్తి, జగిత్యాల జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి. శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి మాట్లాడుతూ..మత్స్య పరిశోధన స్థానం పాలేరు శాస్త్రవేత్తలు కల్పిస్తున్న బయోఫ్లాక్ ద్వారా చేపల పెంపకం అనే ఈ అధునాతన టెక్నాలజీని మన తెలంగాణ మత్స్య రైతులు, మత్స్యకారులు తప్పకుండా సద్వినియోగ పరుచుకొని అధిక సాంద్రతలో చేపలను పెంచి అధిక ఆదాయాన్ని పొందాలని కోరారు.డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..ఈ మూడు రోజులు ఈ బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను శిక్షణ కార్యక్రమంలో మా మత్స్య శాస్త్రవేత్తలు రైతులకు ఫ్లాక్ తయారీ, లాభనష్టాలు, ఉపయోగాలు, ఫీడింగు, నీటి నాణ్యత, వ్యాధుల గురించి సంక్షిప్తంగా వివరిస్తారని, క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ విధానాన్ని చూపిస్తారని తెలిపారు. కుమారి భానోతు దివ్య యంగ్ ప్రొఫెషనల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు స్థితిగతుల గురించి మత్స్యకారులకు, మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లాడుతూ బయోఫ్లాక్ సాగు విధానంలో పెంచదగ్గ వివిధ రకాల సాగు చేపల గురించి సంక్షిప్తంగా వివరించారు. ఆదేవిధంగా పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో గల చేప పిల్లల హేచరీ యూనిట్, బయోఫ్లాక్ ట్యాంక్స్, సమీకృత కోళ్ళ, చేపల పెంపకం, సమీకృత గొర్రెలు, చేపల పెంపకం, సమీకృత చేపలు వరి పెంపకం వివిధ రకాల అలంకరణ చేపలు, వివిధ రకాల సాగు చేపల గురించి క్షేత్రస్థాయిలో మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. డాక్టర్ జి. గణేష్ మత్స్య శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు, వరంగల్ మాట్లాడుతూ..బయోఫ్లాక్ సాగు విధానములో పాటించవలసిన మేత యాజమాన్యం గురించి సంక్షిప్తంగా మత్స్య రైతులకు వివరించారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టేటప్పుడు స్థల ఎంపిక గురించి ఫ్లాక్ తయారీ కోసం వాడే వివిధ రకాల ముడి పదార్థాలు గురించి, ఫ్లాక్ తయారీలో తీసుకోవలసిన మెలకువల గురించి, మేత పోషక విలువలు, మేత యాజమాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు, భానోతు దివ్య (యంగ్ ప్రొఫెషనల్స్) మొదలగువారు పాల్గొన్నారు.



# నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**హాజరుకానున్న మంత్రి పొంగులేటి**

*కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :*

కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు (శుక్రవారం) సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. లబ్ధిదారుల జాబితా ఇప్పటికే గ్రామాలవారీగా పంపించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు లబ్దిదారుల ఆధార్ కార్డు తమవెంట తీసుకుని వచ్చేలా సూచనచేసి తీసుకునిరావాలని కోరారు. కావున చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, లబ్దిదారులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# ఈశ్వర్ మరణం కలచివేసింది..

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

*కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో హఠాన్మరణం చెందిన యువకుడు గోపే ఈశ్వర్ మరణం కలిచివేసిందని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఈశ్వర్ చిత్ర పటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి చేదోడువా దోడుగా ఉంటాడని కలలు కన్న ఆ కుటుంబానికి తీరని మనోవేదన మిగిలిం దని, ఈశ్వర్ ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యం అందించాలని కోరినట్లు ఆయన తెలిపారు. చేతికందిన కొడుకు మరణించడంతో ఆ కుటుంబసభ్యులవేదన వర్ణణాతీతంగా మారిందన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరారు. కార్యక్రమంలో మంద చంద్రశేఖర్ గౌడ్, నరేష్, అఖిల్, గురువయ్య, రాజయ్య పాల్గొన్నారు.



# చెరువుమాదారం పీ.హెచ్.సి ని ఆకస్మికంగా సందర్శించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

*నేలకొండపల్లి ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):*

చెరువుమాదారం పీ.హెచ్.సి ని గురువారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వేణుమాధవ్ ఆకస్మికంగా సందర్శించారు. పి.హెచ్.సి లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే, నాచేపల్లి గ్రామం లోని సబ్ సెంటర్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయా నిర్మాణ పనులను ఆయన సమీక్షించారు. నిర్మాణ పటిష్ఠత ను, ఫినిషింగ్ పనుల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. అలాగే, హాస్పటల్లో రోగులకు సరైన సంరక్షణ అందేలా చూసేందుకు ప్రస్తుతం ఉన్న కేంద్రంలో కొనసాగుతున్న వైద్య సేవలను కూడా ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చెరువుమా దారం పీ.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు**

*నేలకొండపల్లి ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):*

ఈనెల 10వ తేదీన నేలకొండపల్లి మండలంలో ప్రకటించనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు ఇచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరట్లగూడెం, కోనాయిగూడెం,గువ్వలగూడెం, భైరవునిపల్లి, అప్పల నరసింహాపురం కట్టుకాచారం గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు చేస్తారని ఆయన చెప్పారు. అలాగే,నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి కృ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ సంఘాల చైర్మన్ లు, డైరెక్టర్ లు, గ్రామ సర్పంచ్ లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యలపై..

# ఎంపీ రఘురాంరెడ్డి ఢిల్లీలో కీలక భేటీ

**డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ల అలైన్మెంట్ మార్చాలి ..**

**ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయి పాలెం, మరిపెడ, మోతె మీదుగా ఏర్పాటు చేయండి..**

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట రహదారి విస్తరణకు భూ మార్పిడి చేపట్టండి ..**

**ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈడీని కోరిన రామసహాయం ..**

**రైల్వే నుంచి సానుకూల స్పందనతో.. త్వరలోనే పెండింగ్ పనులకు మోక్షం**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు. ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే.. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపంరోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షి ణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

## జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అవకాశం జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఏప్రిల్ 30 దరఖాస్తుల చివరి తేదీజూలై 8 నుండి 17 వరకు ఇంటర్వ్యూలు నిర్వహణ**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 9, ప్రభాత వార్త

తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి యన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నర్సింగ్ అభ్యర్థులకు విదేశీ ఉద్యోగావకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు, మొత్తం 90 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జూలై 8 నుండి 17 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి అని పేర్కొన్నారు. జి యన్ ఎం నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, వయస్సు 22 నుండి 38 సంవత్సరాల మధ్య ఉండాలని, జి యన్ ఎం అభ్యర్థులకు కనీసం 3 సంవత్సరాల అనుభవం అవసరమని తెలిపారు. అదేవిధంగా నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషలో తీ1 స్థాయి వరకు శిక్షణ అందించబడుతుందని, ఏ2 స్థాయిలో 70 శాతం మార్కులు సాధించిన వారు తదుపరి దశకు అర్హులవుతారని, బి1 లేదా బి2 స్థాయి జర్మన్ భాష సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులను ఫాస్ట్ ట్రాక్ కార్యక్రమంలో పరిగణిస్తారని, పూర్తి చేసిన తరువాత జర్మనీలో ఉద్యోగ నియామకం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం గుర్తింపు పొందే వరకు 2300 యూరోలు (సుమారు ..2.2 లక్షలు), గుర్తింపు అనంతరం 2800 యూరోలు (సుమారు 3 లక్షలు) వేతనం నెలకు అందిస్తారని తెలిపారు. అదనంగా వసతి, ఆరోగ్య బీమా వంటి సదుపాయాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9440051581, 9440049645, 9440052081 ఫోన్ నంబర్ల యందు సంప్రదించాలని, germanytriplewin2025!!gmail.coకి ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులను పంపవచ్చని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో సూచించారు.

# 13 నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమం

**వీడియో కాన్ఫిరెన్స్ లో సీఎస్ రామకృష్ణ..**

**రహదారి ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు: డీజీపీ**

కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, డీజీపీ శివధర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో"అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహించడంపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ... రవాణా శాఖ, హోం శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. దేశంలో రహదారి ప్రమాదాలు అధికంగా ఉండటం వల్ల చెడు పేరు వస్తోందని, రాష్ట్రంలో రోజుకు సుమారు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రమాదాల నివారణలో కీలకమని పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలు కొంత మేర తగ్గినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. 13 న గ్రామస్థాయిలో రహదారి భద్రతపై గ్రామసభలు నిర్వహించి, రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి



కమిటీలో 8 నుండి 9 మంది సభ్యులు ఉండి, అందులో కనీసం ముగ్గురు మహిళలు ఉండాలని సూచించారు. రహదారుల సమస్యలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, భద్రత ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. కనీసం కొన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని ప్రమాదరహితంగా మార్చాలని అన్నారు. 15 న చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై బోర్డులు ఏర్పాటు చేయాలని, సురక్షిత బస్సు ప్రయాణంపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కాలనీలు, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. 16 న సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రతలో ఆదర్శంగా నిలవాలని తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, ఆటో, లారీ, బస్సు డ్రైవర్ల లైసెన్సులు, పత్రాల తనిఖీలు చేపట్టాలని సూచించారు. 17 న గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, పోలీసు, అంబులెన్స్ సిబ్బందికి ప్రథమ చికిత్స, బాధితుల సంరక్షణ, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసర కాల్స్ (100/112) వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. 18 న ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కౌన్సెలింగ్ నిర్వహించి, వేగ పరిమితి బోర్డులు, లేన్ క్రమశిక్షణ, రహదారి సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాల బస్సుల భద్రత తనిఖీలు, డ్రైవర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద సురక్షిత జోన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గుర్తించిన 38 బ్లాక్ స్పాట్లను ప్రమాదరహితంగా మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి స్థానికంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు. రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపట్టి, కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రివేళ రహదారులపై జంతువుల సంచారం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశుసంవర్ధక శాఖతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అధిక ఎల్ఈడి లైట్ల వినియోగం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నందున వాటిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని, రహదారుల వెంట ఉన్న అక్రమ ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు, తల్లిదండ్రులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రత వారంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని తెలిపారు. ఆటో, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు వైద్య శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆర్టీసీ ద్వారా కూడా డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి రేపు సాయంత్రం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... జిల్లాలో రహదారి భద్రతను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం లోపించడం వంటి అంశాలపై ప్రత్యేక డ్రైవులు నిర్వహిస్తామని చెప్పారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డిపిఒ సుధీర్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, డి సి హెచ్ ఓ రవిబాబు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి యూనిట్..బంగారమే

**వేసవిలో విద్యుత్ ఆదా చేస్తేనే గృహజ్యోతి.**

**200 యూనిట్లు దాటితే వర్తించని పథకం.**

**చిట్కాలు పాటిస్తే బిల్లులు భారం తగ్గే అవకాశం.**

*ఏన్కూరు, ఏప్రిల్ 09, ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకం పేదలకు ఒక వరం.ఈ పథకాన్ని ఎంతో మంది పేదలు సద్వినియోగం చేసుకుంటున్నారు. వేసవి కాలం రావడంతో అవసరాలు పెరిగే పరిస్థితి ఏర్పడింది.ఎండలు పెర గడంతో ప్రజలు ఎండ వేడిమికి తాళలేక..ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.వే సవి తాపం నుంచి రక్షి ంచుకోవడానికి ఏసీలు..కూలర్లు..ఫ్యాన్లు వాడుతుండ టంతో విద్యుత్ వినియోగం పెరిగిపోతుంది.తెలంగాణ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు ప్రతి నెల గృహ జ్యోతి కింద నెలకు 200 యూనిట్ల లోపు జీ రో బిల్లు జారీ చేస్తుంది.అయితే విద్యుత్ విచ్చల విడిగా వాడితే..ఈ పథకం వర్తించక పోయే ప్రమాదం ఉంది.200 యూనిట్లకు ఒక యూనిట్ అదనంగా వచ్చిన తప్పనిసరిగా బిల్లు కట్టాల్సిందే.

ఒకవైపు వేసవి తాపం..మరోవైపు వి ద్యుత్ బిల్లుల భారం ఒకటి కావాలంటే మరొకటి వదులు కోవాల్సి న పరిస్థి తి.దీని నుంచి గట్టెక్కాలంటే విద్యుత్తును పొదుపు చేసుకోవడమే మార్గం.. విద్యుత్తును పొదుపుగా వాడు కుంటే..నిరంతరాయంగా గృహ జ్యోతిని వెలి గించవచ్చు.పొదుపుగా వాడుకోవాలి..వేసవి కాలంలో విద్యుత్తు పొదుపుగా వాడుకుంటేనే గృహజ్యోతి పథకాన్ని పొందేందుకు అనువుగా ఉంటుంది.అధికంగా వాడితే విద్యుత్ 200 యూ నిట్లు దాటితే విద్యుత్ బిల్లు పూర్తిగా చెల్లించాల్సి వస్తుంది.బిల్లుల భారం నుంచి గట్టెక్కాలంటే విద్యుత్ పొదుపుగా వాడటమే ఏకైక మార్గం.

ఇలా చేస్తే ఆదా..

ప్రతి ఇంట్లో ప్రస్తుతం ఎల్ఈడి బలుబులనే వినియోగిస్తున్నారు.ఇప్పటికీ కొం దరు ఫ్లోరెంట్స్ ట్యూబ్ లైట్లు వాడుతున్నారు.వీటి సామర్థ్యం 40 వాట్లు ఉం డడంతో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. దీని దృష్ట్యా ఎల్ఈడి ట్యూబ్ లైట్లు మేలు..ఏసీలను 24 నుంచి..29 డిగ్రీల మధ్య ఉప యోగిస్తే చల్లదనంతో పాటు బిల్లు ఆదా అవుతుంది..ప్రస్తుతం మార్కెట్లో ఇ న్వర్టర్ తో నడిచే ఏసీలు లభిస్తున్నాయి..గది చల్లబడగానే ఆటోమేటిక్ గా ఏసీ నిలిచిపోతుంది..వీటితో కొంత విద్యుత్ వినియోగం తగ్గే అవకాశం ఉం ది.. సాధారణ ఏసీలు..కరెంటు పోయి వచ్చినప్పుడు పునః ప్రారంభమయ్యే సమయంలో లోడ్ పెరుగుతుంది..ఇది విద్యుత్తు సరఫరా వ్యవస్థ పై భారం పడు తుంది..సీజన్ వరకు ఫ్రీజర్ లో దశలు మారుస్తూ ఉండాలి.ఏసీలు కూ లర్లు ఫ్యాన్లు..ఎల్ఈడి బల్బులు..రిఫ్రజరేటర్లు విద్యుత్తు గృహోపకరణాలు ఫైవ్ స్టార్ ఉంటేనే విద్యుత్ వినియోగం తగ్గి బిల్లు ఆదా అవుతుంది..కంప్యూ టర్లు..టీవీలు..ఫ్యాన్లు..అవసరం లేని సమయంలో..స్విచ్ ఆఫ్ చేయాలి..ఫో న్ చార్జింగ్ పూర్తయ్యాక చార్జర్ ను ప్లగ్ నుంచి తొలగించాలి.



# అంగన్వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం లభ్యం

*కారేపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులు ఎదుగుదలకు పౌష్టికాహారం లభిస్తుందని బజ్జ తండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు.



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వాంకుడోత్ హనుమంతరావు బొక్కలతండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు ప్రీ స్కూల్ పిల్లలకి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల సంరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రాల్లో బాలా మృతంపాలు గుడ్లు అందజేస్తున్నారు. గర్భిణీ స్త్రీలకు భోజనంతోపాటు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వేసవికాలంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు ఎండ వేడిమి కి గురైతే తక్షణమే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్య చికిత్స చేయించాలన్నారు. పంచాయతీలో తల్లిదండ్రులు తప్పనిసరిగా చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధారావత్ సుజాత పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా సభ్యుల చేరిక ఉండాలి

**సజావుగా సొసైటీ పనిచేసేందుకు సహకారం ఉండాలి**

**మత్స్య శాఖ ఏడి శివ ప్రసాద్**

*కారేపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

మత్స్యకార సొసైటీలో సభ్యుల చేరిక విషయంలో నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సొసైటీ సజావుగా పనిచేసేందుకు సభ్యుల సహకారంతో నడుచుకోవాలని ఖమ్మం మచ్ఛ శాఖ ఏడి శివప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మత్స్యశాఖ సహకార సంఘం కు సంబంధించి సభ్యులతో ఏడి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడి మాట్లాడుతూ సొసైటీలో తప్పనిసరిగా తీర్మానం ఆమోదించి సంతకాల సేకరణ ఉండాలన్నారు. ఉమ్మడి మాదారం పంచాయతీలో సొసైటీ సభ్యుల సంఖ్య 67 ఉండగా అందులో 22 మంది సభ్యులు మృతి చెందారన్నారు. వారి స్థానంలో ఆయా కుటుంబాలకు చెందిన వారసులను తీర్మానం ద్వారా ఆమోదించాలని సూచించారు. మహిళలకు సంఘంలో అవకాశం ఉండదన్నారు. చెరువు విస్తీర్ణాన్ని బట్టి సంఘ సభ్యుల నియామకం ఉంటుందని తెలిపారు. ఇరిగేషన్ శాఖ పూర్తిస్థాయిలో చెరువు విస్తీర్ణాలని గుర్తించి అదనపు సభ్యులను ఏర్పాటు చేసుకున్నందుకు ప్రతిపాదన ప్రతిపాదిస్తుందన్నారు. సభ్యుల ఏకాభిప్రాయంతోనే అదనపు సభ్యులను నిబంధనలు కనుగుణంగా ఉంటేనే తీసుకోవాలన్నారు. అదేవిధంగా వేరే సొసైటీ ఏర్పాటు చేసుకోవాలన్న తప్పనిసరిగా ఆ సంఘంలో 11 మంది సభ్యులు ఉండాలన్నారు. అయితే గతంలో ఉన్న సొసైటీ సభ్యుల ఆమోదంతోనే నిర్ణయం జరుగుతుందన్నారు. ఉమ్మడి గ్రామపంచాయతీలో సర్పంచులు సొసైటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకాభిప్రాయాన్ని కనుగుణంగా సభ్యుల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ కొత్త తండా గ్రామ సర్పంచ్ ధారావత్ మంగీలాల్ గుంపెల్ల గూడెం గ్రామ సర్పంచ్ గుగులోతు కృష్ణవేణి మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ సొసైటీ అధ్యక్షుడు సుక్య నాయక్ సైదులు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కార్యదర్శి సర్పంచ్

*కారేపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

సింగరేణి మండలంరావోజీ తండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇల్లు మంజూరై, స్లాబ్ పూర్తి చేసుకున్న, లబ్ధిదారుల గృహమునకు గురువారం పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ సర్పంచి బాలు నాయకులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నూతన నిబంధనలు ప్రకారం వారికి బుధవారం తెలియపరిచి, నిబంధనలు వివరించి వ అవగాహన పరిచి పరిచారు. దానికి అనుగుణంగా,పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు,కొత్త నిబంధనలు, ప్రకారం పూర్తి బిల్లు, మంజూరి కోసం ఫైనల్ బిల్లు చేశారు .ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు



# మొక్కజొన్న విత్తన కంపెనీల మోసంతో పంటకు నిప్పు పెట్టిన గిరిజన రైతులు

**మొక్కజొన్న కంపెనీలపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ**

*కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న విత్తన కంపె నీల ఆర్గనైజేర్లు,మధ్యవర్తుతుల ఆగడాల కు అడ్డు అదుపు లేకుండా పోతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు.రబీ వ్యవసాయ సీజన్ లో రైతులకు మొక్కజొన్న విత్తన కంపెనీలు విత్తనాలు సరఫరా చేసి, పంట కొనుగోలు చేస్తామని,ముందస్తుగా ఎకరాకు 20,000 అడ్వాన్సుగా ఇస్తామని క్వింటాలకు 3300 ధర చెల్లిస్తామని,అవసరమైన పురుగు మందులు, ఎరువులు సరఫరా చేస్తామని రైతులను నమ్మించి విత్తన మొక్కజొన్న సాగు చేయుచి రైతులకు ముందస్తుగా ఇ చ్చిన హామీలను అమలు చేయకుండా, రైతులు శ్రమపడి పంట పండిచిన తీరా పంట చేతికి వచ్చేసరికి కంపెనీలు చేతు లెత్తేసి రైతులను ముంచు తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షుడు దుగ్గి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం కామేపల్లి మండలం హరిచంద్రపురం, శ్రీరాం నగర్ తండాలో విత్తన మొక్కజొన్న కంపెనీల చేతిలో మోసపోయి పంట నిప్పు పెట్టిన రైతులు పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది.ఇట్టి విషయంపై మంగళవారం రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి ఫిర్యాదు చేసి ఉన్నారు.గిరిజన రైతులు భూక్యా నగేష్ నాలుగు ఎకరాలు, భూక్యా కిషన్ మూడు ఎకరాల 150 రోజుల పం టను పశువుల విత్తన మొక్కజొన్న కంకు లు పశువులు తింటే చనిపోయే అవకా శం ఉందని ప్రచారం జరగడంతో వారం రోజుల క్రితం నిప్పు పెట్టారు.మరో ఇరవై ఐదు మంది రైతులు వంద ఎకరాల విస్తీ ర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగిం ది.మొక్కజొన్న పంటను కాలబెట్టిన పంట ను రైతు సంఘం పరిశీలించిన అనంత రం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ విత్తన కంపెనీలు సాగు చేసే సమయంలో రైతులకు మాయమాటలు చెప్పి పంట తరలించే నాటికి చేతులెత్తేయడంతో రైతులు తమ పంట పొలంలో ఎకరాకు 35 నుంచి 45 క్వింటాలు దిగుబడి వచ్చి కూడా కంపెనీలు ప్రతినిధులు వచ్చి మొ క్కజొన్న కంకులు విరిపించకు విరిపించక పోవడంతో లక్షల రూపాయలు నష్టపోతు న్నారని హరిచంద్రపురం,శ్రీరామ్నగర్ తండాలో రెండు కోట్ల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు జోక్యం చేసుకొని కంపెనీలను పిలిపించి రైతుల పంటను యుద్ధ ప్రాతిపదికను తరలించాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో రోజురోజుకీ మొక్కజొన్న ఇతర కంపె నీల ఆర్గనైజర్లు మధ్యవర్తులు రైతులను మోసం చేయడం జరుగుతుందని అస లు కొన్ని కంపెనీలు ప్రభుత్వం గుర్తింపు కూడా లేకుండా చలామణి అవుతున్నా యని రైతుకు ముందస్తుగా ఎగ్రిమెంట్ ఇవ్వాల్సి న కంపెనీలు రైతుల ఆశలను సొమ్ము చేసుకుని మోసం చేస్తున్నాయని అన్నారు.విత్తన కంపెనీలో మూలంగా నష్టపోతున్న రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించా రు.భవిష్యత్తులో రైతులు కూడా అగ్రిమెం ట్ లేకుండా కంపెనీల ఆర్గనైజేర్లు మధ్యవ ర్తుతుల మాటలు నమ్మి కంపెనీ విత్తనా లు సాగు చేయొద్దని సూచించారు.రైతు సంఘం బృందం స్థానిక వ్యవసాయ అధికారికి తెలియజేయడంతో మండల వ్యవసాయ అధికారి తారా దేవి,ఏఈఓ వేదిత తో కలిసి పంట పొలాలను పరిశీ లించారు.విత్తన కంపెనీలు,ప్రతినిధులు కనీసం ఫోన్లు ఎత్తి సమాచారం కూడా ఇవ్వటం లేదని రైతులు వాపోయారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సం ఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివా సరావు,సిఐటియు జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాసరావు,రైతులు లక్ష్ మణ్, గుగులోత్ రాందాస్, శివ, భూక్యా బాబు, పద్మ,బాధిత రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం గోలియా తండ లో ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులు సుజాత ఇందిరమ్మ ఇళ్ళు శంకుస్థాపన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , హౌసింగ్ ఏఈ గణేష్ ,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ , గోలియా తండా సర్పంచ్ నాకా నాయక్, మండల కాంగ్రెస్



పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జెకె 5 ఓసి నిర్వాసితులకు న్యాయం చేయాలి

**ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

జెకె 5 ఓసి కొనసాగింపులో నష్టపోతున్న నిర్వాసితులకు న్యాయం చేసేవరకు అక్కడి నుండి వెళ్లేది లేదని గ్రామపంచాయతీలు తీర్మానం చేశారు. గురువారం జరిగిన రెండు పంచాయతీల గ్రామసభలో సర్పంచులు చాందావత్ రమేష్ బాబు, ధనసరి స్రవంతి లు మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. తాతలు, తండ్రులు సింగరేణి సంస్థకు సేవలు అందించి పిల్లలుగా వారి కుటుంబ సభ్యులు ఇక్కడే ఇంతకాలం బ్రతకడం జరుగుతుందని గుర్తు చేశారు. తమకు అన్యాయం చేయాలని సింగరేణి సంస్థ చూస్తుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ప్రపంచానికి వెలుగులు అందించిన సింగరేణి సంస్థ మా పంచాయతీలకు అన్యాయం చేయాలని చూస్తుందని, 130 ఏళ్ల చరిత్ర ఇల్లందుకు ఉందని, ఈ ఓసి తో పాటు తమ ప్రాంతానికి కూడా న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే రైతులు వేసుకున్న పంటలు నాశనం



చేసి భూములు తీసుకొని వారిని ఇబ్బందులే గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో ధన్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ, ఇతర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు ఖాసీం, రేణుక, గ్రామపంచాయతీల వార్డు సభ్యులు, అఖిలపక్ష నాయకులు అబ్దుల్ నబీ, పూనెం సురేందర్, ఎట్టి హరికృష్ణ, తాండ్ర నాగరాజు, గుల్ల సదా, బొప్పిశెట్టి సత్యనారాయణ, భాస్కర్, వడ్ల శ్రీను, చిన్నారి, ధనసరి రాజు, నాని, విజయ్, ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 09:**

ఏప్రిల్ 23,24,25 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభలను జయప్రదం చేయాలనితెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీ గారు పిలుపునిచ్చారు.అశ్వాపురం మండల కేంద్రంలో మంచికంటి భవన్ లో నిర్వహించిన రైతుసంఘం ప్రతినిధుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి నిరంతరం కేంద్రంలో,రాష్ట్రంలో అనేక పోరాటాలు రూపొందించి రైతులకు అండగా నిలబడుతున్న సంఘం తెలంగాణ రైతు సంఘమని అన్నారు.వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షి ంచడం కోసం ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు మూడు నల్ల చట్టాల వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాడి విజయం సాధించిన అఖిల భారత కిసాన్ సభ అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ రైతు సంఘం అని తెలియజేసినారు. ప్రధానంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసినారు.కానీ వీటినేమీ పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూలమైన పసల్ బీమా పథకాన్ని తీసుకొచ్చి రైతులకు తీవ్ర నష్టం చేసింది. మన దేశంలో పండే పత్తికి గిట్టుబాటు ధర లేకుండా చేసింది విదేశీ పత్తిపై ఉన్న సుంకాలను ఎత్తివేసి భారతదేశంలో పండే పత్తికి మార్కెట్లో రేటు లేకుండా కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని నష్టం





చేసిందని వారు అన్నారు రాష్ట్రంలో ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాల పంటకు నీరు అందించే సీతారామ ప్రాజెక్టు పనులు త్వరితగతిన చేపట్టాలని ఆ ప్రాజెక్టుకు ఉన్న టెక్నికల్ సమస్యల పై ప్రభుత్వం జోక్యం చేసుకొని క్లియరెన్స్ తెప్పించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పినారు ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఈ ప్రాజెక్టును తగిన శ్రద్ధ చూపడం లేదని అన్నారు గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు కోసం పోరాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతుందని రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు సాధన కోసం జిల్లా రైతాంగం పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలని వారు రైతులను కోరినారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల రైతుసంఘం అధ్యక్షుడు బద్దం శంభిరెడ్డి,కార్యదర్శి మండేపూడి సాంబశివరావు నాయకులు పి సుధాకర్ రెడ్డి, సర్గం రాఘవులు,ఆవుల సుధాకర్,తూము వెంకన్న, గొడుగు వెంకన్న తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలి...

**రుద్రంపూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

ఇంటికి వెలుగు ఇల్లాలు అని, స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని డాక్టర్ నవ జ్యోతి అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీలో జమాతే ఇస్లామి హింద్ ఆద్వర్యంలో నిర్వహించిన“ ఈద్ మిలాఫ్“ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా ఇలా మహిళలంతా కలసి ఒకరి పండుగలను, సంస్కృతులను మరోకరు పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ప్రభుత్వ ఉపాద్యాయురాలు లక్షి ్మ మాట్లాడుతూ... ప్రతి స్త్రీ కి విద్యా జ్ఞానం తప్పనిసరి అని విద్యావంతురాలు అయినా మహిళల వలన సమాజ సంస్కరణ సాద్యం అని అన్నారు. సేవ సమితి సభ్యురాలు సత్యావతి మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా జమాతే ఇస్లామి హింద్ వైద్య, విద్యా, వివాహలకు సహయం చేస్తూ చేస్తున్న సేవలను కొనియాడారు. జమాతే ఇస్లామి హింద్ అద్యక్షురాలు మాట్లాడుతూ.. మనందరి సృష్టి కర్త





అయినా దేవుడు ఒక్కడే అని, కలసి మెలసి జీవించడం లోనే దైవానుగ్రం కలుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు పర్వీన్ సుల్తాన్, నస్రా, పర్వీన్ బాను, షేహనాజ్, పర్వీన్ షమీం, ఆశ వర్కు జ్యోతి, అంగన్వాడీ టీచర్లు సరస్వతీ, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు రాధ, రజీయా అరీపా తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ 5, 6 దశల్లో సమ్మె నేపథ్యంలో ఆర్టిసన్ కార్మికులకు అల్టిమేటం

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టీజీ జెన్కో) పరిధిలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) 5, 6 దశల్లో సమ్మె పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.తెలంగాణ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏఈజేఏసీ) పిలుపు మేరకు ఏప్రిల్ 8 నుండి కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న ఆర్టిసన్ కార్మికులకు యాజమాన్యం కీలక సూచనలు జారీ చేసింది. కేటీపీఎస్5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు మౌఖిక ఆదేశాల మేరకు, ఫస్ట్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ మరియు జనరల్ షిఫ్ట్‌లకు హాజరుకాని ఆర్టిసన్‌లు గురువారం మధ్యాహ్నం 3:30 గంటలలోపు సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేసి విధుల్లో చేరాలని



సూచించారు. లేదంటే గురువారం సాయంత్రం 6:00 గంటల తరువాత విధుల నుండి తొలగించే చర్యలు తీసుకునే అవకాశముందని టీజీ జెన్‌కో యాజమాన్యం హెచ్చరించింది.ఈ మేరకు సంబంధిత ఇంజనీర్లు, అధికారులు తమ తమ విభాగాల ఆర్టిసన్‌లకు ఈ సమాచారం చేరవేయాలని కోరారు.ఈ ఆదేశాలు కేటీపీఎస్5, 6 దశల చీఫ్ ఇంజనీర్ (ఓ ఎం) సూచనల మేరకు వెలువడినట్లు ఏడీఈ/వెల్ఫేర్ విభాగం వెల్లడించింది.

# బీమా ద్వారానే కుటుంబాలకు ఆర్థిక భరోసా

## - ప్రెసిడెంట్ కోన దుర్గారావు

**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



ఆటో డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్న వారు తప్పనిసరిగా ప్రమాద బీమా చేయించాలని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు భీమ ద్వారానే కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందని ఆటో డ్రైవర్స్ (రైల్వే స్టేషన్ )ప్రెసిడెంట్ కోన దుర్గారావు అన్నారు. రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ లో సుమారు వందమందికి పైగా ఆటోడ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు. వీరిలో అధిక శాతం మంది రోజు వారి సంపాదన పైనే వారి వారి కుటుంబాలు ఆధారపడి ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలని అవగాహన కల్పించి జీవిత బీమా తీసుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు ప్రెసిడెంట్ కొన దుర్గారావు. తన తోటి డ్రైవర్లకు పోస్ట్ ఆఫీస్ వారు అందించే తక్కువ ప్రీమియం కు 15 లక్షల పాలసీ తీసుకునే విధంగా అవగాహన కల్పించడమే కాకుండా ప్రీమియం చెల్లించలేని వారికి తన వంతు ఆర్థికసాయం చేసి ఇప్పటివరకు 70 మందికి పైగా బీమా సదుపాయం కల్పించారు ,ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా కలిగి ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని పలువురు అభినందిస్తున్నారు. మద్యం సేవించిన డ్రైవర్ ఆటో నడపకూడదు అని కఠినమైన నిబంధన అమలు చేయడమే కాకుండా రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్లు ముందు ఉండడం హర్షణీయం. పలువురు ఆటో డ్రైవర్లకు ఆదర్శంగా నిలుస్తున్న రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ నాయకులైన ప్రెసిడెంట్ కోన దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రెటరీ శివ, జాయింట్ సెక్రెటరీ మధు, ట్రెజరీ తిరుపతిలను పలువురు అభినందిస్తున్నారు.

# నేడు బహుజన గళం కార్యక్రమ

## - కొమరం భీమ్ ప్రాంగణంలో ధూమ్ ధామ్

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 09,ప్రభాతవార్త :**



అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పాల్వంచలోని కొమరం భీమ్ ప్రాంగణంలో “బహుజన గళం” పేరుతో ధూమ్ ధామ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వానపాకుల రాంబాబు మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు బడుగు, బలహీన వర్గాలు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,మేయర్ మూడ్ గణేష్,సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేటర్ల సన్మానం నిర్వహించనున్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక పట్టణ అధ్యక్షులు శివాటి మల్లేష్, ఉపాధ్యక్షులు గంగాధర సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి సాంబశివరావు,నాయకులు భరత్ చంద్ర, ఇరుగు రాజు, మెంతిన సమ్మయ్యతో పాటు మహిళా నాయకురాళ్లు పూనెం సీత, నక్క లావణ్య, అనపర్తి పుష్ప, కొమరం సరస్వతి పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా

### సిసి రహదారి పనులు ప్రారంభించిన సర్పంచ్

కారేపల్లి ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)

గ్రామపంచాయతీలో అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చడంతో పాటు పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని బజ్జ తండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. సింగరేణి మండలం బజ్యు తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి నుండి స్మశాన



వాటిక వరకు నూతనంగా మంజూరు అయినా సీసీ రోడ్డు శంకుస్థాపన పనులను సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో అందరూ భాగస్వాములే కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రధానంగా పారిశుధ్య డ్రైనేజీ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని కోరారు. నిరుపేద కుటుంబాలకు చేయూతనందించడంతోపాటు గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధారావత్ జ్యోతి ఉప సర్పంచ్ మీ మోహన్ రావు కాంగ్రెస్ నేతలుఅజ్మీర హేమ్లా నాయక్, అజ్మీర రవి, అజ్మీర నారాయణ,అజ్మీర సురేష్, అజ్మీర రాజేష్,అజ్మీర కిషోర్, హట్కర్ రాంబాబు, బానోత్ చందర్, అజ్మీర చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలర్ ను పరామర్శించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కేంద్ర కారాగారం సబ్ జైలర్ గుండ్ల బాలరాజు మాతృ మూర్తి గుండ్ల దుర్గమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించారు.గురువారం జరిగిన ఆమె దశదిన కర్మ కార్యక్రమం లో కామేపల్లి మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్



మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని దుర్గమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు కోరుకున్నారు.కుమారుడు బాలరాజును వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ప్రపంచం లో ప్రతి ఒక్కరికి తల్లి లేని లోటు తీర్చలేనిదని,కాల గమనం లో ఎవరికైనా తప్పదని పేర్కొన్నారు.వారి కు టుంబానికి ఎలాంటి సహాయ సహకారం కావాలన్న అందిస్తానని భరోసా కల్పించా రు.ఈ కార్యక్రమం లో గుండ్ల శ్రీను, భీమ కవిత,గుండ్ల ప్రకాశం,దాసరి సీతారాము లు,ఆదూరి ఆనందరావు, గుండ్ల కృష్ణ, గొల్లపల్లి కృష్ణయ్య,తేలూరి ఉప్పలయ్య, గుండ్ల వెంకటరత్నం,గొల్లపల్లి బిక్షమయ్య, ఇనప నాగేశ్వరరావు,తేలూరి వీరభద్ర, నీరుడు బిక్షం, గుండ్ల రమేష్,గుండ్ల వెం కన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

### శిక్షణ తరగతులకు హాజరవుతున్న సభ్యులకు టీఏ, డిఏ లు చెల్లించాలి

### ఉప సర్పంచ్ విజం నాగభూషణం, వార్డు సభ్యులు బాదావత్ శ్రీను

కామేపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్య లకు ప్రతినెల రూ.3000 గౌరవ వేతనం గా చెల్లించాలని, ఐదు రోజుల పాటు శిక్ష ణ తరగతులకు హాజరవుతున్న సభ్యుల కు రోజుకు రూ.500 చొప్పున టి ఏ,డి ఏ లు చెల్లించాలని కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీ ఉప సర్పంచ్ విజం నాగభూషణం, లాల్య తండా పంచాయతీ వార్డు మెంబర్ బాదావత్ శ్రీను గురువారం డిమాండ్ చేశారు.మండల పరిధిలోని 24 పంచాయతీలలో ఎన్నికైన 116 మంది వార్డు సభ్యులకు గౌరవ వేతనం తోపాటు శిక్షణ తరగతులకు హాజరవుతున్న సభ్యులకు టీఏడీఏలు చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిఎడిఎలు చెల్లించకపోవడంతో శిక్షణ తరగతులకు ఆశించిన స్థాయిలో వార్డు సభ్యులు హాజరు కావడం లేదని తెలిపా రు.ఆర్థిక ఇబ్బందుల వలన ఎక్కువ సం ఖ్యలో శిక్షణ తరగతులకు హాజరు కావ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వార్డు సభ్యులకు గ్రామ స్థాయిలో జరిగే గ్రామ పంచాయతీ సమావేశాలు,సభలను జయప్రదం చేసే విషయంలో సభ్యులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని తెలి పారు.గ్రామ అభివృద్ధి విషయంలో వార్డు సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తా ఉం టారని తెలిపారు.వార్డు సభ్యులకు ప్రతి నెల 3000 రూపాయలు వేతనంగా ఇ వ్వాలని అన్నారు.శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా శుక్రవారం ఎంపీ డీవో కి వార్డు సభ్యులందరి తరపున ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు,ఉపసర్పంచ్ లు అందరూ పాల్గొనాలని వారు కోరారు.

## కట్టుకాచారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓదార్యం

### సొంత ఖర్చుల తో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ ఫాస్ట్

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ ను రూపొందించారు. కానీ విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందజేస్తున్న ఉదంతం ఇది. కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ ఫాస్ట్ పథకం ను ప్రవేశపెట్టారు. వేసవి సెలవులు కావటంతో ఒక్కపూట పాఠశాల నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో తల్లిదండ్రులు పనులకు తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలితో బడికి వస్తున్న విషయంను గ్రహించిన ఆ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడురామదాసు సొంత ఖర్చులతో ప్రతీ రోజు బ్రేక్ ఫాస్ట్ ను అందిస్తున్నారు. పాఠశాలలు ముగిసే వరకు ప్రతీ రోజు రోజుకో రకం బ్రేక్ ఫాస్ట్ ను అందించనున్నట్లు తెలిపారు. తన సొంత ఖర్చులతో 40 మంది విద్యార్థులకు ప్రతీ రోజు బ్రేక్ ఫాస్ట్ ను అందించే ఏర్పాట్లు చేశారు. విషయం ను తెలుసుకున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని హెచ్ఎం ను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇటీవల ఈసీఆర్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పాఠశాల హెచ్.ఎం రామదాసును గ్రామస్తులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆపాఠశాల ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రిని కోల్పోయినా.. తల్లి ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించిన యువకుడు

ఇనుగుర్తి, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త):

నిరుపేద కుటుంబంలో పుట్టినా.. కష్టాలను ఎదురొడ్డి, పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు ఓ యువకుడు. మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు శ్రావణ్ కుమార్ (సిద్ధు) తన అద్భుత ప్రతిభతో గ్రామానికి, మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. బుధవారం సాయంత్రం విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తుది ఫలితాలలో శ్రావణ్ కుమార్ సత్తా చాటాడు. జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా 7078వ ర్యాంకు, అలాగే ఓబీసీ కేటగిరీలో 2837వ ర్యాంకు సాధించాడు. ఈ అద్భుతమైన ర్యాంకుతో ప్రతిష్టాత్మకమైన ఖిఆఫీస్ సూపరింటెండెంట్ పోస్టుకు ఆయన అర్హత సాధించాడు. శ్రావణ్ కుమార్ ది అత్యంత నిరుపేద కుటుంబం. పైగా గత రెండేళ్ల క్రితం తండ్రి బైరు వెంకన్న మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ శ్రావణ్ కుంగిపోలేదు.

## మూడు నెలల బియ్యం తరలింపు సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా వ్యాప్తంగా పాడైన పంచదారను వేలం నిర్వహించాలి

### ఎంఎల్ఎస్ పాయింట్ ను తనిఖీ చేసిన సివిల్ సప్లై డీయం శ్రీలత

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):

జిల్లా లోని ప్రభుత్వ చౌక దుకాణాలకు మూడు నెలల బియ్యం తరలింపు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ పి.శ్రీలత వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని సివిల్ సప్లయిస్ మండల లెవల్ స్టాక్ పాయింట్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.



పలు రికార్డులను పరిశీలించారు. స్టాక్ ను తనిఖీ చేశారు. బియ్యం తరలింపు గురించి గోడౌన్ ఇంచార్జ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో జరుగుతున్న పాడైనా పంచదార వేలం పాటను పరిశీలించారు. నేలకొండపల్లి మండల లెవల్ స్టాక్ పాయింట్ లో పాడైన 50.13 క్వింటాల పంచాదార ను వేలం పాటను సోమయ్య అనే వ్యక్తి కిలో రూ.6 చొప్పున వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని మండల లెవల్ స్టాక్ పాయింట్ లలో ఉన్న పాడైన పంచదార ను వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ చౌక దుకాణాలకు మూడు నెలలకు సంబంధించిన బియ్యం ను సకాలంలో పంపించే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే దాదాపు పూర్తి కావచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సివిల్ సప్లయిస్ గోడౌన్ ఇంచార్జ్ లక్ష్మణ్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు పాల్గొన్నారు.

## గిరిజన జాతి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దస్రూ నాయక్ పిలుపు

ఇనుగుర్తి, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త):

గిరిజన జాతి అభ్యున్నతికి, తండాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం నేత గుగులోత్ దస్రూ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల ఎస్టీ సర్పంచులకు, పలువురు ప్రధాన పదవులలో ఉన్న గిరిజన నేతలకు ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన ప్రజాప్రతినిధులను, నాయకులను దస్రూ నాయక్ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో రాము తండా సర్పంచ్ మీటూ నాయక్, లాలు తండా సర్పంచ్ లక్ష్మి భర్త వెంకన్న, తారాసింగ్ తండా సర్పంచ్ భద్రు, పాత తండా సర్పంచ్ నరేష్ తదితరులు ఉన్నారు. సన్మాన అనంతరం దస్రూ నాయక్ మాట్లాడు తూ.. అట్టడుగున ఉన్న గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పదవులను కేవలం అలంకారప్రాయంగా చూడకుండా, గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి విద్యా, ఉద్యోగ, ఆర్థిక ఎదుగుదలకు నిరంతరం పాటుపడాలని సూచించారు. గిరిజనులంతా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు జీవన్, బానోత్ సోమన్నలతో పాటు తండాల వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన సమాజ రక్షణ...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం డా బిఆర్ అంబేద్కర్ మైదానం నుండి డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ఎయిడ్స్ నివారణే ఉత్తమ మార్గమని, సురక్షిత జీవనం ఆరోగ్యకరమైన సమాజమని అన్నారు. వ్యాధి గురించి తెలుసుకోవాలని అపుడే రక్షణ అపోహలు దూరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులు తీసుకువస్తాయని తెలిపారు.

## రాష్ట్ర అవార్డులకు జిల్లా కలెక్టర్ సహకారమే మూలం...

**- ఆసుపత్రుల్లో ఎన్నో సవాళ్లకు పరిష్కారం చూపిన కలెక్టర్**

**- ధన్యవాదాలు తెలిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్లు**



కొత్తగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేసిన అవార్డుల్లో సుమారు 20 శాతం అవార్డులు జిల్లా టీవీవీపీ ఆసుపత్రులకు దక్కిన సందర్భంగా ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు నేడు పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాటి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నుండి నేటి జిల్లా కలెక్టర్ అంకిత్ వరకు సంపూర్ణ మద్దతు, సహకారం వల్లనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సూపరింటెండెంట్లు స్పష్టం చేశారు. వివిధ సమావేశాల్లో గౌరవ ఎమ్మెల్యేలు, మంత్రివర్యులు సూచించిన అంశాలను ముందుండి అమలు చేయడంలో కలెక్టర్ గారు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆయన ముందడుగు, నిరంతర సహకారం సిబ్బందికి నైతిక బలం ఇచ్చి మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదప ‸డిందన్నారు. సమయానుకూల ప్రణాళిక, ప్రోత్సాహం సిబ్బందిలో వృత్తి పట్ల నిబద్ధత పెంపొందించగా, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ దూరప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, వసతులు, ప్రమాణాల మెరుగుదలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపినట్లు పేర్కొన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా దూరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి విస్తృత చర్యలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో రక్త నిల్వ కేంద్రాల స్థాపన, ఆపరేషన్ థియేటర్ల అభివృద్ధి, నిపుణులైన వైద్యులను ప్రోత్సాహకాలతో నియామకం, డయాలిసిస్ కేంద్రాల ఏర్పాటు, ఓపీడీ, ఆపరేషన్ థియేటర్ పరికరాల సమీకరణ, డిజిటల్ ఎక్స్ రే, ఈసీజీ యంత్రాల ఏర్పాటు, ఆసుపత్రుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, సీసీ కెమెరాలు, తాగునీటి సౌకర్యాలు, డైట్, శానిటేషన్ సదుపాయాలు, వార్డుల్లో ఏసీ లు, కూలర్లు తదితర మౌలిక వసతులు మెరుగుపరచబడినట్లు వివరించారు. ఈ చర్యల ఫలితంగా అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగి, ఆసుపత్రుల్లో పడకలు సరిపోని స్థితి ఏర్పడినట్లు తెలిపారు. ప్రసవాలు, శస్త్రచికిత్సలు భారీగా పెరిగి, టోటల్ నీ రీప్లేస్‌మెంట్, ల్యాపరోస్కోపిక్ వంటి స్పెషాలిటీ సేవలు విజయవంతంగా నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. క్లిష్ట కేసులను స్థానికంగానే నిర్వహించడం వల్ల రిఫరల్ కేసులు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. ఈ కృషికి రాష్ట్ర ప్రభుత్వం నుండి గతం లో సైతం గుర్తింపు లభించడంతో పాటు ఐటీడిఏ పిఓ, రాష్ట్ర టీవీవీపీ కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, ఆరోగ్య మంత్రి తదితర ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందినట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు కూడా తెలంగాణ శాసనసభలో ఈ సేవలను అభినందించడం చారిత్రాత్మక ఘట్టం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు జిల్లా కలెక్టర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, రామ్ ప్రసాద్, గౌరీ ప్రసాద్, హర్ష వర్ధన్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ రాధ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం

**- చివరి వరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం**

**- ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ, పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వెల్లడి**

కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:







ప్రజా పాలన ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, చివరి వరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ, పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వెల్లడించారు. గురువారం మండల పరిధిలోని పుల్లయ్య బంజరు, విశ్వ బ్రాహ్మణ కాలనీ, చెన్నూరు, పెద్ద కోరుకొండి గ్రామాలలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ లు ప్రారంభించారు అనంతరం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రైతు బంధు సన్నాలకు బోనస్, ప్రతి ఒక్క కౌలు రైతుకు ప్రోత్సాహం అందించిన ఏకైక ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో రైతే రాజుగా లక్ష్యసాధనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా రైతులకు విద్యుత్ భూమి పన్ను లేకుండా, రైతు పొలానికి పెట్టుబడి కింద ఉచితంగా రైతు భరోసా, పండించిన ధాన్యానికి బోనస్ రూపంలో క్వింటాకు రూ,500 రూపాయలను అందించి రైతుల కష్టానికి ప్రతిఫలంగా రైతే రాజుగా తీర్చిదిద్దిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ కల్లూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అన్ని సొసైటీలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యొక్క ఆలోచనల మేరకు రైతులకు అందుబాటులో గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యము వర్షాలు ఏర్పడితే గింజ తడవకుండా పట్టాలను ముందస్తుగానే స్టాక్ పెట్టి రైతులకు సొసైటీల ద్వారా అందించిన ఏకైక ఎమ్మెల్యే మన సత్తుపల్లి శాసనసభ్యురాలు అని, నిరంతరం ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన ఏకైక ఎమ్మెల్యే అని అన్నారు. అంతే కాకుండా చివరి వరకు ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేస్తామని వారు తెలిపారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, కల్లూరు టు మహిళా ఆర్ ఐ సుజాత, కౌన్సిలర్లు బీరవల్లి మాధవ్, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, కిష్టంశెట్టి లక్ష్మీ ౖ కొండల్, చెన్నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చిరసాని జమలయ్య, ఉప సర్పంచ్ నలజాల కిషోర్, మంగపతి పసుమర్తి మోహన్ రావు, రావూరి వెంకటేశ్వరరావు, శ్రీరామ్ యాదవ్, డిసిసిబి సూపర్వైజర్ ప్రవీణ్ , సొసైటి సీఈవో మేరుగు వెంకటేశ్వర్లు, ఏఈఓ వెంకటలీల, మాధల వెంకటేశ్వరరావు, శీలం రామిరెడ్డి, పోట్రు ప్రసాద్ చౌదరి, సంగెపు శివ, బీరవల్లి రాము, గంతోటి వెంకటేశ్వర్లు, కోట శ్రీను, కోమటి రాంబాబు, దేవవరపు సత్యనారాయణ, దేవభక్తిని కృష్ణకుమారి, మల్లికార్జున రావు, వేము నాగమణి , గొర్రెపాటి వేణు దేవకర్ణ ,ఇరుకు వెంకటి లైట్ల శ్రీనివాస్, బి బేబీ, బి శ్రీదేవి, డి రాజేశ్వరి, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్కఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:




ప్రముఖ జాతీయ కవి జనగణమన జాతీయగీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరుల నాయకత్వంలో ప్రపంచంలో వివిధ దేశాల మధ్య యుద్ధాలు లేకుండా శాంతియుతంగా ఉండాలని కోరుతూ భారత దేశంలో 1943లో స్థాపించిన ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కోఆపరేషన్ అండ్ ఫ్రెండ్షిప్ (ఇస్కఫ్) ను స్థాపించి ప్రపంచ శాంతి కొరకు ఎంతో కృషి చేశారు. ఇస్కఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు హైదరాబాదులోనూ, జాతీయ మహాసభలు చెన్నైలో మార్చి నెలలో జరిగాయి. ఇస్కఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ పాల్వంచలో ఈనెల 11వ తేదీ జరుగుతున్న సందర్భంగా బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వేముల కొండలరావు జిల్లా ఆహ్వాన సంఘం కమిటీని పరిచయం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో నిర్వాహక బాధ్యులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ శనివారం నాడు పాల్వంచ దమ్మపేట సెంటర్లోని సాయి తేజ ఫంక్షన్ హాల్ లో ఇసుకప్ ప్రథమ మహాసభ జరుగుతుందని కవులు కళాకారులు మేధావులు విద్యావంతులు స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులు సమావేశంలో పాల్గొంటారన్నారు. జిల్లా ప్రథమ మహాసభ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది కడారి ప్రభాకర్ రావు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మోడ్ గణేష్ సీనియర్ ఇస్కఫ్ సీనియర్ నాయకులు డాక్టర్ సూర్యదేవర రామ్మోహన్ రావు, గౌతమి కృష్ణ, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కాల్వ దేవదాస్, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు తదితరులు పాల్గొంటారని అన్నారు. ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు సమావేశం నిర్వహించబడుతుందని జిల్లా నూతన కమిటీని ఎన్నిక చేయటం జరుగుతుందని, కావున ప్రపంచ శాంతిని కోరుకునే మేధావులు, కవులు, కళాకారులు, న్యాయవాదులు అందరూ సహకరించి సమావేశానికి సంఘీభావం తెలుపవలసిందిగా కోరారు. సమావేశంలో ప్రముఖ కళాకారుడు టీ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ఇస్కఫ్ నాయకులు వేముల కొండలరావు,కార్యక్రమ నిర్వాహకులు గౌతమి కృష్ణ, కాలవ దేవదాస్, తలహార్ల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు వేముల కొండలరావు,కార్యక్రమ నిర్వాహకులు గౌతమి కృష్ణ, కాలవ దేవదాస్, తలహార్ల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో జర్మన్ కన్సల్టెంట్స్ టీం పర్యటన...

రుద్రంపూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త:





కేఎఫ్డబ్ల్యూ జర్మన్ కన్సల్టెంట్స్ టీం గురువారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సందర్శించారు. కమిషనర్ ఛాంబర్ లో వివిధ అంశాల మీద, కార్పొరేషన్ లో పనిచేసే వివిధ విభాగముల మీద సెక్షన్ హెడ్స్ తో కమిషనర్ తో వివరణలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కార్పొరేషన్ లో ప్రజలకు సర్వీసులు అందించుచున్న వివిధ సర్వీసుల గురించి వివరణలు ఇచ్చారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పడిన తేదీ సంవత్సరము ఏ ఏ ప్రాంతాలు కలిపి కార్పొరేషన్ గా ఏర్పడింది. ఆర్థిక వనరుల వివరములు అడిగి తెలుసుకున్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి ఎన్నో నిధులు కావాలని, అందు కోసం నివేదికలు ప్రభుత్వానికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతములను సందర్శించారు.